TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 81 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, ఫిబ్రవరి 21, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

## చదువులకు ఊతమిచ్చేలా వైఎస్సార్ కళ్యాణమస్తు

- చదువుతో పాటు..వయసు నిబంధన పెట్టాం
- బాల్య వివాహాలను కూడా అడ్డుకున్న ఘనత
- 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు చెక్కులు
- బటన్ నొక్కి నిధులు విడుదల చేసిన సిఎం జగన్

**అమరావతి,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు కింద చెక్కులను సిఎం జగన్ అందించారు. వైఎస్సార్ షాదీ తోఫా క్రింద రూ.78.53 కోట్ల ఆర్థిక సాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేసారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ దేవుడి దయతో ఈరోజు మరో మరో మంచి కార్యక్రమం జరుగుతుంది. దాదాపుగా 10,132 మంది జంటలకు మంచి చేసే కార్యక్రమం. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కార్యక్రమంలో... పిల్లలను చదవించే విషయంలో ఒక అడుగు ముందుకు వేసి, ఆ చదువులను ప్రోత్సహిస్తూ వధూవరులు ఇద్దరూ పదోతరగతి పాసై ఉండాలన్న నిబంధన పెట్టాం. దీనివల్ల ఈ స్కీంలో అర్హత రావాలంటే, ఆ మేరకు కనీస విద్యార్హత ఉండాలి కాబట్టి పిల్లలను చదివించడానికి ఈ కార్యక్రమం ప్రోత్సాహం ఇచ్చేదిగా ఉంటుంది. రెండో నిబంధన ప్రకారం.... కచ్చితంగా వధువుకు 18సంవత్సరాలు, వరుడికి




21 సంవత్సరాలు వయస్సు ఉండాలి. దీనివల్ల 15,16 సంవత్సరాలకే పదోతరగతి పూర్తయిన, 18 సంవత్సరాల కంటే ముందు పెళ్లి జరిగితే ఈ స్కీంకు అర్హత రాదు. మరోవైపు ఇంటర్మీడియట్ చదువుకు ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద సాయం చేస్తుంది కాబట్టి ఆ దిశగా అడుగులు వేస్తారు. ఇంటర్ పూర్తయిన తర్వాత పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విద్యాదీవెన కింద ప్రభుత్వం చెల్లిస్తుంది. అదే మాదిరిగా పిల్లల బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ ఖర్చులకోసం వసతి దీవెన కార్యక్రమం కింద డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి కోర్సులు చదివే వారికి ఆ విద్యాసంవత్సరంలో ప్రతి ఏప్రిల్‌లో ఒక్కోక్కరికి రూ.20వేల వరకు ఇస్తున్నాం. ఈ రెండు స్కీంలు ఉన్నాయి కాబట్టి చదువులను ప్రోత్సహిస్తూ.. ప్రతి అమ్మాయి, అబ్బాయి గ్రాడ్యుయేట్స్ అయ్యే విధంగా అడుగులు వేయించగలుగు తున్నామని అన్నారు. కుటుంబంలో తల్లి



చదువుకుని ఉంటే ఆ తర్వాత తరంలో వచ్చే పిల్లలు ఆటోమేటిక్‌గా చదువుల బాటపడతారు. భవిష్యత్‌లో కుటుంబాల తలరాతలు

(మిగతా 2వ పేజీలో..)

## దశాబ్దాలుగా వారసత్వ రాజకీయాల్లో మగ్గిన కాశ్మీర్

- ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నవ్యపథం
- అడ్డుగోడ తొలగడంతో పురోగామి దిశగా పయనం
- దేశాభివృద్ధి అంటే..కాశ్మీర్ అభివృద్ధి కూడా
- కాశ్మీర్‌లో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం
- వారతస్వ రాజకీయాలపై ఘాటు విమర్శలు
- 370 ఆర్టికల్ సినిమాపై ప్రస్తావన

2



## సిఎస్‌తో కేంద్ర కార్యదర్శి ఎస్సిఎల్ దాస్ భేటీ

**అమరావతి,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

కేంద్ర ఎంఎస్ఎంఇ శాఖ కార్యదర్శి ఎస్సిఎల్ దాస్ మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డితో భేటీ అయ్యారు.ఈసందర్భంగా రాష్ట్రంలో ఎంఎస్ఎంఇ రంగానికి సంబంధించి అమలు చేస్తున్న పలు ప్రాజెక్టులు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో సందడేసందడి

- భారీగా తరలివస్తున్న భక్తులు
- నేటినుంచి నాలుగురోజుల జాతర
- పూనుగొండ్ల పగిడిద్దరాజు గుడిలో ప్రత్యేక పూజలు
- గద్దెల వద్దకు బయలుదేరిన పగిడిద్దరాజు
- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

**మహబూబాబాద్,ములుగు,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**



సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో.. వనదేవరుడు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును, ఆయన తనయుడు జంపన్నను మంగళవారం మేడారం తీసుకెళ్లేందుకు పూజారులు ఏర్పాట్లు చేశారు. గిరిజన సంప్రదాయాలు, శివసత్తుల పూనకాల మధ్య మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలోని దేవాలయం నుంచి పగిడిద్దరాజును, ములుగు జిల్లా కన్నెపల్లి నుంచి జంపన్నను మేడారం తీసుకెళ్లనున్నారు. బుధవారం నాడు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దె పైకి తీసుకురానున్న నేపథ్యంలో... అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అమ్మవార్లకు తులాభరంతో బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా వడిబియ్యం, చీర, సారెతో పూజలు చేశారు.భక్తులు పూనకాలతో పరవశిస్తు అమ్మవార్ల దీవెనల కోసం గద్దెల వద్దకు చేరుకుంటున్నారు మేడారం జనసందోహంతో ఆధ్యాత్మిక భక్తి భావనతో పులకించి పోతోంది. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం పూనుగొండ్లలో పగిడిద్దరాజు గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పగిడిద్దరాజు మేడారం బయలుదేరారు. పగిడిద్దరాజును తీసుకుని కోయ పూజారులు అటవీ మార్గంలో కాలినడకన మేడారంకు బయలుదేరి వెళ్లనున్నారు. రాత్రికి పగిడిద్దరాజు మేడారంకు రానున్నారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన సమ్మక్క - సారలమ్మ మేడారం జాతర ఈనెల 21 నుంచి నాలుగు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేళ్లకోసారి జరుగుతుంది. జాతరకు ఒకరోజు ముందే పగిడిద్దరాజును మేడారంకు తీసుకువస్తారు. అనంతరం సారలమ్మ, గోవిందరాజును

(మిగతా 2వ పేజీలో..)

## కుప్పంలో నారా భువనేశ్వరి యాత్ర

**కుప్పం,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్ర కొనసాగుతోంది. మంగళవారం చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని గుడిపల్లి మండలం కొడతనపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త వెంకటేష్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గతేడాది అక్టోబరు 10న వెంకటేష్ గుండెపోటుతో మృతిచెందారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, రూ.3 లక్షల చెక్కును అందజేశారు. పార్టీ తరపున వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెంకటేష్ ముగ్గురు పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చదివించనున్నట్లు ప్రకటించారు.



## రాజ్యసభకు నడ్డా, సోనియాల ఎన్నిక

- పెద్దల సభలో అడుగు పెట్టనున్న సోనియా
- పలు రాష్ట్రాల్లో అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నికలు

6



## బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం

- కృష్ణానది ఒడ్డున కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు
- ఉమ్మడి వరంగల్ మినహా అన్ని జిల్లాల్లో యాత్రలు
- ఎవరితోనూ పొత్తు ఉండదని మరోమారు స్పష్టీకరణ

**నారాయణపేట,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

పార్లమెంటు ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎన్నికల రణభేరి మోగిస్తోంది. మరోవైపు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలో 14 శాతం ఓట్లు, 8 అసెంబ్లీ సీట్లు సాధించి జోష్ మీదున్న బీజేపీ కూడా ఎన్నికల సమర సన్నాహాలు చేస్తోంది .తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేపట్టిన




(మిగతా 5వ పేజీలో..)

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## ప్రజల డబ్బుతో రాజకీయ నాయకుల సోకులు

పార్లమెంట్ ఎన్నికలు ఎంతో దూరంలో లేవు. మరోమారు అధికారం కోసం బిజెపి...అధికారం ఇవ్వాలంటూ కాంగ్రెస్ కూటమి ప్రజలవద్దకు వస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో ప్రజలు రాజకీయ నాయకులను నిలదీయాల్సి ఉంది. అనేక అంవాలపై ప్రజలు సమాచార సేకరణ చేసి రాజకీయ నాయకుల మోసాలను గుర్తించాలి. ప్రదానంగా సేవచేయాల్సిన నేతలు ప్రజల సొమ్ము ను అప్పనంగా బొక్కేస్తున్నారు. వాటిని గుర్తించి నిలదీయాలి. ప్రధానంగా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో సౌకల సౌకర్యాలు పొందుతూ పెన్షన్లు కూడా పొందుతున్నారు. దీనిని ప్రధానంగా నిలదీయా ల్సిన సమయం ఇదే. గెలిస్తే వీటిని రద్దు చేసుకోగలరా అని అడగాలి. ఎలాంటి బాధ్యత లేకున్నా ఎమ్మెల్యేలు, ఎంపిలు అయిన వారికి సకల సౌకర్యాలతో పాటు..జీతాలు, భత్యాలు,పెన్షన్లు ఉన్నాయి. కానీ గొడ్డు చాకిరీ చేస్తున్న ఉద్యోగలకు పెన్షన్ మాత్రం ఎత్తేశారు. ఇదేమిటంటే.. ఖజానాపై భారం పడుతుందని రద్దు చేశామని చెప్పుకొచ్చారు. పెన్షన్ పునరుద్దరణ కోసం ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నా పట్టించు కోవడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు సౌకర్యాలు రాజకీయ పదవులు వెలగబెడుతున్న వారికి మాత్రం ఎందుకన్న దానికి సమాధానం లేదు. రాజకీయంగా వెనకేసుకుంటున్న వారు అన్ని రకాల విలాసాలు పొందుతున్నారు. ముందుగా వీరి భోగాలు, సౌకర్యాలు,జీతాలు, పెన్షన్లపై ప్రజలు యుద్ధం చేయాలి. వీరికి రాజకీయాల్లో ఇలాంటి సౌకర్యాలు లేకుండా చేయాలి. వీరు ప్రజాసేవ చేస్తామని చెప్పి పదవుల్లోకి వచ్చిన వారికి ఇలాంటి సౌకర్యాలు ఇవ్వాల్సిన అసవరం లేదు. ఇది కేవలం ఉద్యోగుల హక్కుగా చూడాలి. వారికి మాత్రమే పెన్షన్ హక్కుగా రావాలి. చేతిలో అధికారం ఉందికదా అని రాజకీయ నేతలు ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేస్తున్నారు. తమకు అనుకూలంగా చట్టాలు చేయడంలో సిద్ధహస్తులుగా పేరు తెచ్చుకుంటున్నారు. ఇందుకు అన్ని పార్టీలదీ ఒకే దారి. ప్రజలకు పనికివచ్చే పనుల్లో మాత్రం నిర్లక్ష్యం నిరంతరాయంగా ఉంటూనే ఉంది. ప్రభుత్వ సేవలో నిమగ్నమైన ఉద్యోగికి వయసు మళ్ళిన తర్వాత ఆసరాగా ఉండేందుకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఎత్తి వేయడం ద్వారా మరణశాసనం విధించారు. ఉద్యోగ విరమణ తరవాత మీ చావు మీరు చావండన్న రీతిలో ప్రభుత్వ నిర్ణయం ఉంది. బ్రిటీష్ కాలం నుండి 1950 వరకు పెన్షన్ ఇవ్వటం అనేది ప్రభుత్వాలు బాధ్యతగా చేస్తూ వున్నాయి. 1951లో పోరాటాల ఫలితంగా పెన్షన్ గ్యారెంటీ స్కీం ప్రవేశపెట్టబడింది. ప్రభుత్వాలు నిర్ధారించిన కొంత మొత్తంలో పెన్షన్ ఇచ్చేవారు. 1982లో సుప్రీంకోర్టు 'పెన్షన్ భిక్ష కాదు. హక్కు. ఇది ఉద్యోగి సామాజిక భద్రత' అని తీర్పు ఇచ్చిన తర్వాత ట్రిబుల్ బెనిఫిట్ స్కీమ్ అమలులోకి వచ్చింది. అప్పటినుంచి నిరాఘాటంగా పెన్షన్ అమలవుతోంది. ఉద్యోగి చరమాంకంలో అత్యంత గౌరవప్రదమైన భృతిగా పెన్షన్ ఉపయోగపడుతుంది. జనవరి 2004 తర్వాత అపాయింట్ అయిన ఉద్యోగికి దీనిని తొలగించారు. పాలకుల దుర్బుద్ధికి ఇది పరాకాష్టగా చూడాలి. పెరుగుతున్న ధరలు, అవసరాల సమయం లో పెన్షన్ల లేకుండా చేయడం దొంగ దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. న్యూ పెన్షన్ స్కీం పేరుతో, గ్యారెంటీ లేని పెన్షన్, మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి తీసుకునే పెన్షన్‌గా మార్చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగి సామాజిక భద్రత కోసం ప్రభుత్వమే ఇవ్వాల్సిన పెన్షన్‌ని మార్కెట్ శక్తుల దయా దాక్షిణ్యాల మీదికి వదిలి పెట్టడం ద్వారా కేంద్రం నిరంకుశ విధానాలను అమలు చేస్తోంది. దీనిపై కనీసం చర్చ కూడా చేయడంలేదు. చట్టసభల్లో దీనిపై ఎలాంటి ప్రస్తావనా తీసుకుని రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ బాధ్యత నుండి ఎందుకు తప్పుకుంటున్నాయన్నదానికి ఖచ్చితమైన సమాధానం లేదు. ఇది ఓ రకంగా సుప్రీం తీర్పును కాలరాయడం తప్ప మరోటి కాదు. ఉద్యోగులకు తొలగించిన పెన్షన్ రాజకీయ నాయకులకు మాత్రం ఎందుకు ఇవ్వాలి. వారేమైనా పరీక్షలు పాసయ్యారా..? వారేమైనా ప్రభుత్వ ఉద్యోగులా అన్నది ఇప్పుడు చర్చించాలి. ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హక్కులన్నిటిని ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకోవడంలో కార్పోరేట్ కుట్ర ఉంది. ఆర్థిక సంస్కరణల సమయంలో ప్రపంచ బ్యాంక్ విధించిన షరతలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. దానిలో భాగంగానే హక్కుగా ఉన్న పెన్షన్ని కాంట్రిబ్యూషన్ పెన్షన్‌గా మార్చింది. ప్రభుత్వం కార్పొరేట్లకు కావాల్సిన నిధులు సేకరించేందుకు చూపే శ్రద్ధ ఉద్యోగులపై మాత్రం చూపడం లేదు. అలాంటప్పుడు ముందుగా రాజకీయ నాయకుల పెన్షన్లను, జీతభత్యాలను రద్దు చేయాలి. ఇప్పటికే ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ నినాదంతో సైనికులు పెన్షన్ కోసం పోరాడుతూనే ఉన్నారు. 2004 తర్వాత అపాయింట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానం వద్దు, పాత పెన్షన్ విధానమే కావాలనే డిమాండ్‌తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు, పోరాటాలు చేస్తున్నారు. అయినా పాలకుల్లో చలనం కానరావడం లేదు. ఎల్ఐసి, పోస్టల్, రైల్వే...ఇలా అన్ని రంగాల వారు పెన్షన్ భిక్ష కాదు హక్కు అని పెద్ద ఎత్తున పెన్షన్ కోసం పోరాడుతున్నారు. ప్రతిదీ సరుకు చేస్తున్న ప్రభుత్వం పెన్షన్‌ని కూడా సరుకుగా మారుస్తున్నది. వ్యాపారధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పుడు రాజకీయ నాయకులకు ఇచ్చే జీతభత్యాలను కూడా మార్కెట్ వస్తువుగానే చూడాలి. వారికి కూడా పెన్షన్,భత్యాలు కట్ చేయాలి. 10శాతం కంట్రిబ్యూషన్‌తో పెన్షన్‌ని కొనుక్కోమని చెబుతున్నది. ప్రభుత్వం కడుతున్న 10శాతం కాంట్రిబ్యూషన్‌ని కట్టకుండా ఎగనామం పెడుతున్నది. ఇలా సమీకరించిన 20 శాతం ఫండ్లు ప్రభుత్వం తన ఖాతాలో ఏమైనా ఉంచుతుందా అంటే అదీ లేదు. షేర్ మార్కెట్లో కార్పొరేట్ శక్తులకు అందుబాటులో ఉంచుతుంది. ఉద్యోగ, ఉపాధ్యాయులకి ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తే ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న తీరు రాజకీయనాయకుల దుర్నీతికి నిదర్శనంగా చూడాలి. అయితే 2100 సంవత్సరానికి పెన్షన్లు అత్యంత భారమైపోతాయని, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం లో ఎక్కువశాతం పెన్షన్‌కి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ప్రజల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని వాదిస్తోంది. ప్రజలను ఓటుబ్యాంకుగా మార్చి వారికి పందేరాలు చేస్తున్న పథకాలతోనే ఖజానా గుల్లవుతోంది. పెన్షన్ వల్లే ఆర్థిక లోటు ఏర్పడుతుందని చెప్పేది నిజమా లేక 14 శాతం నిధులే ఖర్చు అని చెప్పేది నిజమా అన్నది కూడా చెప్పాలి. పెన్షన్ ప్రభుత్వానికి భారం కాదు. ఎందుకంటే వారు చేస్తున్న ఒక్కో ఖర్చుపై చర్చ చేయాలి. అధికారంలో ఉన్న పార్టీల నేతలు ఎంతగా ఖర్చు పెడుతున్నాయో ప్రజలకు వివరించాలి. నిజంగా ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులలో ఉంటే గడచిన ఐదు సంవత్సరాలలో రూ.13 లక్షల కోట్లు కార్పొరేట్లకు ఎలా రాయితీలు ఇచ్చారో కూడా ప్రజలకు తెలియచేయాలి. అదానీ, అంబానీల వందల రెట్లు పెరుగుతున్న తీరు వెనక ప్రభుత్వ ప్రోత్సాహం ఉంది. నీరవ్ మోడీ లాంటి వారి అప్పులు ఎందుకు తిరిగి రాబట్టలేక పోయారు? ఈ డబ్బులన్నీ ప్రజల సంక్షేమం కోసం, ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ కోసం కేటాయిస్తే పెన్షన్ భారం కాదని గుర్తించాలి. ఈ క్రమంలో ముందుగా రాజకీయ నేతల జీతభత్యాలు,పెన్షన్లను రద్దు చేసేందుకు ప్రజలు పోరాడాలి. అందుకు ఈ ఎన్నికలే సరైన సమయంగా గుర్తించాలి.

# చదువులకు ఊతమిచ్చేలా వైఎస్సార్ కళ్యాణమస్తు

(మొదటి పేజీ తరువాయి)

మారాలన్నా, మంచి జీతాలతో ఉద్యోగాలు రావాలన్నా.. మంచి చదువులు మన చేతుల్లో ఉంటే, మన తలరాతలు మార్చే ఆస్తి మన చేతుల్లోనే ఉంటుందని జగన్ అన్నారు. ఈ దిశగా అడుగులు వేస్తూ.. గత ప్రభుత్వ హయాంలో వలె ఈ పథకాన్ని ఏదో నామ్‌కే వాస్తే ఇచ్చామంటే ఇచ్చామన్నట్టు కాకుండా... ప్రతి క్వార్టర్ పూర్తయిన వెంటనే ఒక నెల వెరిఫికేషన్ చేసి తర్వాత ఇస్తున్నాం. సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో సర్టిఫికేట్ తీసుకోవాల్సిన అవసరం లేకుండా.. నేరుగా మన గ్రామ సచివాలయాల్లోనే మ్యారేజ్ సర్టిఫికేట్ ఇచ్చేటట్టు మార్పు చేశాం. ప్రతి ఒక్కరికీ ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొస్తూ... ఏ ఒక్కరూ మిస్ కాకుండా ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించేలా సచివాలయం వరకూ తీసుకునిపోయాం అని అన్నారు. గతంలో ఎస్సీలకు రూ.40వేలకే పరిమితమైన పథకాన్ని రూ.1లక్ష వరకు తీసుకునిపోయాం. అదే కులాంతర వివాహం అయితే రూ.1.20 లక్షల వరకూ పెంచాం. ఎస్టీలకు గతంలో రూ.50 మాత్రమే ఉంటే దాన్ని కూడా రూ.1లక్ష వరకు పెంచడంతోపాటు, కులాంత వివాహానికి రూ.1.20లక్షలకు పెంచాం. గతంలో బీసీలకు కేవలలం రూ.35వేలు మాత్రమే ఇస్తున్న పరిస్థితుల నుంచి రూ.50వేలకు, కులాంతర వివాహం అయితే రూ.75 వేలకు తీసుకునిపోయాం. దివ్యాంగులకు అయితే ఏకంగా రూ.1.50 లక్షల వరకు తీసుకునిపోయాం. వాళ్ల కుటుంబాలలో తల్లిదండ్రులు ఏ ఒక్కరూ అప్పులుపాలయ్యే పరిస్థితి రాకూడదని సబ్‌స్టాన్సియల్ అమౌంట్ పెంచి ఇస్తున్నాం. చదువులను ప్రోత్సహించే దిశగా తల్లిదండ్రులలను అడుగులు వేయిస్తాయన్న నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాం. గతంలో అరకొరగా ఇస్తున్న పరిస్థితులు ఉండేవి. దాదాపు 17,709 మంది పిల్లలకు ఇచ్చే అరకొర కూడా దాదాపు రూ.70 కోట్లు ఎగరగొట్టిన పరిస్థితులు గతంలో ఉంటే.. ఈ రోజు ఏ ఒక్కరు మిస్ కాకూడదని అని ఆ క్వార్టర్ అయిన వెంటనే ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఇది ఐదో విడత కార్యక్రమం. అక్టోబరు, నవంబరు, డిసెంబరు క్వార్టర్‌కి సంబంధించినది ఈ రోజు దాదాపు రూ.78 కోట్లు ఇస్తున్నాం. ఇంతవరకు 56,194 జంటలకు, వారి కుటుంబాలకు మంచి చేస్తూ రూ.427 కోట్లు ఈ ఒక్క పథకానికే పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ మరో ముందడుగు వేస్తున్నంతకు చాలా సంతోషం. దీనివల్ల అందరికీ మంచి జరగాలని, ముఖ్యంగా ఈ క్వార్టర్‌లో ఏకమైన పిల్లలకు వారి తల్లిదండ్రులకు ఇంకా మంచి జరగాలని, వాళ్లందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి కూడా ఇంకా మంచి జరగాలని, మంచి చేసే అవకాశం దేవుడు ఇంకా ఎక్కువ ఇవ్వాలని మనసారా కోరుకుంటూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నానని సీఎం జగన్ వివరించారు.

# దశాబ్దాలుగా వారసత్వ రాజకీయాల్లో మగ్గిన కాశ్మీర్

**జమ్మూ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

దశాబ్దాల తరబడి వంశపారంపర్య రాజకీయాల భారాన్ని జమ్మూకశ్మీర్ భరించాల్సి వచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. ఆ రాజకీయ నేతలు వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించేవారని, అయితే ..ఇప్పుడు అలాంటి పరిస్థితుల నుంచి విముక్తి లభిస్తున్నందుకు సంతోషంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. కొన్నేళ్లుగా జమ్ము కశ్మీర్‌ను ఎవరూ పట్టించుకోలేదని.. ఇవాళ ఇక్కడి నుంచి అభివృద్ధి పనుల్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మంగళవారం జమ్మూ నుంచి ఐఐటీ, ఐఐఎం, నవోదయ లాంటి విద్యాసంస్థలను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. జమ్మకశ్మీర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వికసిత్ కశ్మీర్‌కల సాకారం అవుతుంది. మోదీ గ్యారెంటీ అంటే ఇలా ఉంటుంది అని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ అంటే అభివృద్ధి చెందిన జమ్మూకశ్మీర్ కూడా అని తెలిపారు. గత పదేళ్లలో ఈ ప్రాంతంలో కొత్తగా 50 డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు. అప్పట్లో పాఠశాలలకు నిప్పంటించేవారని, ఇప్పుడు అలంకరిస్తున్నారని అన్నారు. బాలీవుడ్ నటి యామీ గౌతమ్ నటించిన ఆర్టికల్ 370 గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. మంగళవారం జమ్మూ పర్యటనకు వెళ్లిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సంభాషించారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలోనూ ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానుందని విన్నాను. అది మంచి విషయం. ప్రజలు వాస్తవాలు తెలుసుకునేందుకు ఆ చిత్రం ఉపకరించనుంది. జమ్మూకశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధానమైన అవరోధంగా ఉండేది. దానిని భాజపా తొలగించడంతో ఇప్పుడు ఈ ప్రాంతం సమతుల్యత దిశగా కదులుతోంది. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజలు రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారని మోదీ అన్నారు. అలాగే వారసత్వ రాజకీయాలపైనా విమర్శలు చేశారు. ఈ క్రమంలో జమ్మూ కశ్మీర్‌లో ఈరోజు 32 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కుటుంబ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్ అనేక దశాబ్దాలుగా రాజవంశ రాజకీయాల బాధితురాలిగా ఉందన్నారు. వంశపారంపర్య రాజకీయాలు చేస్తున్న వారు తమ ప్రయోజనాల కోసం మాత్రమే చూసుకున్నారు తప్ప మీ ప్రయోజనాలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. వంశపారంపర్య రాజకీయాల వల్ల ఎక్కువగా నష్టపోయింది యువతేనని వెల్లడించారు. తమ కుటుంబం గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తులు మీ కుటుంబం గురించి చింతించరని చెప్పారు. ఆర్టికల్ 370ని ప్రధాని మోదీ గోడతో పోల్చారు. ఆ గోడను బీజేపీ ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. ఇప్పుడు జమ్మూ కాశ్మీర్ సమతుల్య అభివృద్ధి దిశగా కొనసాగుతోందన్నారు. ఈరోజు వందలాది మంది యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశామని మోదీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే జమ్మూకశ్మీర్ ఈ వంశపారంపర్య రాజకీయాల నుంచివిముక్తి లభిస్తుందన్న సంతృప్తి ఉందన్నారు. జమ్మూకశ్మీర్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం భారీ కానుకలు అందించారు. సంగల్దాన్ స్టేషన్- బారాముల్లా స్టేషన్ మధ్య మొదటి ఎలక్ట్రిక్ రైలును ప్రధాని ప్రారంభించారు. బారాముల్లా-శ్రీనగర్-బనిహాల్-సంగల్దాన్ సెక్షన్ (185.66 కి.మీ) మధ్య కొత్త రైలు మార్గంతో సహా జమ్మూ, కాశ్మీర్‌లో వివిధ రైల్వే ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. ఎంఏ స్టేడియంలో పదేళ్ల క్రితం డిసెంబర్ 2013లో జమ్మూలోని ఇదే స్థలంలో లాల్కర్ ర్యాలీని ఉద్దేశించి ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. జమ్మూలో కూడా ఐఐటీ, ఐఐఎం వంటి విద్యాసంస్థలు ఎందుకు నిర్మించలేరని అప్పుడు ప్రశ్నించామని...ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చామని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్మించామని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్రానికి చెందిన రెండు ఎయిమ్స్, ఐఐటి, ఐఐఎంలు వచ్చాయి. జమ్మూ కాశ్మీర్‌లో సామాజిక న్యాయం కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గుజ్జర్లు, పహారీలు, ఎస్టీలు, ఎస్సీలు, కాశ్మీరీ పండిట్లు, పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థులు రాష్ట్రంలో తమ హక్కులను పొందారని గుర్తు చేశారు. ఆర్టికల్ 370' సినిమా విషయానికొస్తే.. ఆదిత్య సుహాస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆర్టికల్ 370 నేపథ్యంలో కశ్మీర్‌లో జరిగిన పరిస్థితుల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఇందులో ఓ పవర్‌ఫుల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా యాక్షన్ అవతారంలో కనిపిస్తూ ఆకట్టుకోనుంది యామీ. జియో స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియమణి కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈనెల 23న ఈ చిత్రం విడుదల కానుంది.

# మేడారంలో సందడేసందడి

(మొదటి పేజీ తరువాయి)

గ్దదెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 22న సమ్మక్క దేవతను గద్దెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 23న భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఫిబ్రవరి 24న దేవతల వనప్రవేశం ఉండగా... ఫిబ్రవరి 28వ జాతర పూజలు ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. మంగళవారం ఉదయం పూనుగొండ్ల సమీపంలోని దేవుడి గుట్ట నుంచి పగిడిద్దరాజును తీసుకొచ్చి దేవాలయంలో ప్రతిష్ఠిస్తారు. శాంతి పూజా కార్యక్రమాల అనంతరం పెన్క వంశీయులు పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా సిద్ధం చేసారు. ఆ పడగ రూపాన్ని గ్రామంలో ఊరేగించిన అనంతరం పూనుగొండ్ల అడవుల నుంచి మేడారా నికి కాలినడకన తీసుకెళ్లే కార్యక్రమం మొదలు పెట్టారు. పూజారి జగ్గారావుతోపాటు మరో పదిమంది పూజారులు, పలువురు భక్తులు పగడిద్దరాజు వెంట బయలు దేరుతారు. మధ్యలో గోవిందరావుపేట మండలం కర్లపల్లి లక్ష్మీపురం లోని పెన్క వంశీయుల వద్ద మంగళవారం రాత్రి విడిది కల్పిస్తారు. బుధవారం ఉదయాన్నే బయలుదేరి రాత్రి సారలమ్మ చేరుకునే సమయానికి పగిడిద్దరాజును మేడారం గద్దెకు చేరుస్తామని ప్రధాన పూజారులు చెప్పారు. సమ్మక్క తనయుడు, సారలమ్మ సోదరుడైన జంపన్నను కన్నెపల్లి నుంచి పోలెబోయిన వంశస్థులు మేడారం తీసుకు రానున్నారు. పూజారి పోలెబోయిన సత్యం ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మంగళవారం సాయంత్రం 5 గంటలకు కన్నెపల్లి నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు మేడారానికి చేరుకుంటారు. ఆ వెంటనే లక్షల మంది భక్తుల మధ్య జంపన్నను గద్దెపై ప్రతిష్ఠిస్తారు. మహాజాతరకు తెలంగాణ నుంచే కాకుండా ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాలనుంచి లక్షలాదిగా వచ్చే భక్తులతో మేడారం కుంభమేలాను తలపిస్తుంది. నాలుగు రోజులపాటు గిరిజన సంప్రదాయాల ప్రకారం దీనిని నిర్వహిస్తారు. ఈనెల 21న కన్నెపల్లి నుంచి సారలమ్మను, ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి గోవిందరాజులను పూజారులు తీసుకొచ్చి గ్దదెలపై ప్రతిష్ఠిస్తారు. దీంతో తొలిరోజు ఘట్టం పూర్తవుతుంది. 22న కీలక ఘట్టమైన సమ్మక్కను చిలుకలగుట్ట మీద నుంచి తీసుకొచ్చి గ్దదెపై ప్రతిష్ఠిస్తారు. కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క ఆగమనాన్ని చూసి భక్తులు పులకించిపోతారు. పోలీసులు, జిల్లా అధికారుల సమక్షంలో గాల్లోకి కాల్పులు జరిపి ఘన స్వాగతం పలుకుతారు. 23న సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గ్దదెలపై కొలువై భక్తులకు దర్శనమిస్తారు. 24న దేవతల వనప్రవేశం ఉంటుంది.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

బుధవారం | ఫిబ్రవరి | 21 | 2024



# మసిపూసి మారేడు కాయ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- ఒక ప్రైవేట్ కన్సల్టెన్సీకి యూనివర్సిటీ లతో ఏమి సంబంధం..
- రాష్ట్ర ప్రభుత్వం ఎడెక్స్ సంస్థ యొక్క ఒప్పందాన్ని బహిర్గతం చేయాలి..
- ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎర్రి స్వామి

**కర్నూలు, ఫిబ్రవరి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈరోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కర్నూలు నగర శాఖ ఆధ్వర్యంలో ఎబివిపి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎర్రి స్వామి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఎడెక్స్ సంస్థతో ఒప్పందం చేసుకుంది. అయితే దీనివల్ల ప్రయోజనాలు దేవుడెరుగు కానీ నష్టాలు కూడా ఉన్నాయి అని విద్యార్థి పరిషత్ భావిస్తుంది. విద్యార్థులకు నైపుణ్యాలు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు విద్యార్థి పరిషత్ ఎప్పుడు వ్యతిరేకం కాదని, ఇటువంటి నూతన ప్రణాళికలు ఎటువంటి అవకతవక్కలు లేకుండా పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ అయ్యేవిధంగా చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, గతంలో బై జ్యూస్ లాంటి సంస్థలతో చేసిన ఒప్పందాలు దానివల్ల జరిగిన నష్టాలను కూడా పరిగణంలోకి తీసుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఏబీవీపీ తెలియజేస్తుంది. ఇప్పుడు చేసుకున్న ఒప్పందంలో ముఖ్యంగా పరీక్షలకు సంబంధించి విద్యార్థి నేర్చుకున్న తర్వాత దానిని ఏ విధంగా మూల్యాంకనం చేస్తారు, సర్టిఫికెట్ ఎవరు ఇస్తారు. అనేటువంటి విషయాలపై సరైన అవగాహన కల్పించాల్సి ఉంది. పైగా విద్యాసంవత్సరం ముగింపు దశలో దీనిని తీసుకు రావడం లో ఆంతర్యం ఏమిటి......? ఇటువంటి సంస్థలను ఈరోజు రాష్ట్రంలో తీసుకువచ్చి నాణ్యమైనటువంటి విద్యను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమౌతుంది. అని నిరూపించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించిందని ఏబీవీపీ భావిస్తోంది. రాష్ట్రంలో దాదాపు 80% అధ్యాపకుల పోస్టు ఖాళీలతో దారుణ స్థితిలో విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా ప్రత్యేక నిధులను కేటాయించకుండా విద్యారంగాన్ని గాలికి వదిలేసిన పరిస్థితి ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ లో ఉంది. కేవలం సమస్యల ద్వారా కాకుండా ఈ రాష్ట్రంలో నాణ్యమైనటువంటి సదుపాయాలు కల్పించడంతో పాటు నాణ్యమైనటువంటి ప్రయోగాలు చేయడం వల్లనే విద్యార్థికి ఎక్కువ లాభం చేకూరుతుంది. ఈ యొక్క పోస్టులను ఫిల్ అప్ చేయకపోవడం వల్ల ఈ రోజు ఎడెక్స్ తో ఒప్పందము లేదంటే ఇంకొక విద్య సంస్థతో ఒప్పందం చేసుకొని విద్యను ప్రైవేటీకరణ వైపుకు వెళుతున్నది, ఈ రాష్ట్రప్రభుత్వం. అలాగే పాలిటెక్నిక్ , డిగ్రీ కళాశాలల్లో యూనివర్సిటీలోనూ నైపుణ్యం ఉన్నటువంటి అధ్యాపకులను భర్తీ చేయడం ద్వారా నాణ్యమైనటువంటి విద్యను అందించగలుగుతాము అనే విషయాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయింది. ఈ నాణ్యమైనటువంటి విద్యను మనము ఎప్పుడైతే అందించలేకుండా పోతామో ఈ రకమైనటువంటి సంస్థల పట్ల మనం ఎక్కువ ఆధార పడాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. మనకు స్వభావిక సంస్థలైనటువంటి ఎన్పిటిఎల్, స్వయం వంటివి విద్యార్థులు ఎక్కువ శాతం మనం ఉపయోగంలోకి తీసుకుని రాలేకపోతున్నాము, ఇవి తీసుకొని రాలేకపోవడంతో పాటు కోట్ల రూపాయల డబ్బులు వెచ్చించి ఎడెక్స్ లాంటి సంస్థలతో ఒప్పందం చేసుకోవాల్సినటువంటి పరిస్థితులు ఈరోజు దాపరించాయి. వీటి యొక్క విధివిధానాల్లో ప్రతి




విద్యార్థికి మరియు ప్రతి టీచర్కు అర్థమయ్యేటట్లు చెప్పాల్సినటువంటి బాధ్యత ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం పైన ఉన్నది, ఎప్పుడు ఈ కోర్సు స్టార్ట్ చేస్తారు, ఈ కోర్సు ఎన్ని రోజులు చదవాలి, దీని యొక్క టీచింగ్ విధానాలలో డౌట్స్ వస్తే ఏ విధంగా వీటిని తీర్చుకోవాలినీ, ఒక నిర్దిష్టమైనటువంటి విషయాలను విద్యార్థులకు అవగతమైనట్లు చెప్పాల్సినటువంటి పరిస్థితి ఉన్నది. ఈ ఒప్పందం ప్రపంచ ఉన్నతమైన యునివర్సిటీలతో అని రాష్ట్ర ప్రభుత్వం చెపుతున్నది. కానీ ఎడెక్స్ అనే సంస్థ ఒక ప్రైవేట్ కన్సల్టెన్సీ దీనికి యూనివర్సిటి లతో ఏమి సంబంధం.....? ఇదంతా మసిపూసి మారేడు కాయ చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం అనేది తేట తెల్లం అవుతున్నది. కావున ప్రతి ఒక్కరికి ఈ ఒప్పందం పూర్తి విధి విధానాలు బహిర్గత పరిచిన తర్వాతే అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ ఈ సందర్భంగా ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. లేని యెడల ఎబివిపి రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా టెక్నికల్ సెల్ కన్వీనర్ లోకేష్, జిల్లా టెక్నికల్ సెల్ కో కన్వీనర్ రూపేష్, ఆకాష్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో టీడీపీని ఆదరించండి -మన్నె సుబ్బారెడ్డి



**డోన్, ఫిబ్రవరి 20 (పీపుల్స్ మోటివేషన్):**

డోన్ మండలం కొచ్చేరు గ్రామంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మన్నె సుబ్బారెడ్డి రాష్ట్ర కార్యదర్శి వరుసల రామకృష్ణ కోరారు. మండలంలోని కొచ్చేరువులో మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కొచ్చెరువులో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకువివరించారు.

## చెట్లను నరికి పర్యావరణాన్ని నాశనం చేయడం సరైన పద్ధతి కాదు




**డోన్, ఫిబ్రవరి 20 (పీపుల్స్ మోటివేషన్):**

డోన్ పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ లో ఎన్నో ఏళ్లుగా ఉన్న రావి చెట్టుని అభివృద్ధి పేరుతో రోడ్డుకి అడ్డం వచ్చిందన్న నెపంతో అధికారులు రాత్రికి రాత్రి చెట్టును నరికి వేయడం దారుణమని డోన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఏఈ.నాగరాజ్ లు అన్నారు,వాస్తవంగా చెట్లను నరికితే వాటికి ప్రాథ్యామ్నాయంగా కొన్ని మొక్కలను నాటాలి కానీ డోన్ లో ఎక్కడ కూడా కనిపించలేదు,ఇది సాధారణమైన విషయం కాదు ఎందుకంటే ఇప్పటికే ప్రజలు వర్షాలు లేక తీవ్రమైన నీటి కొరతతో, పెరుగుతున్న ఉష్ణోగ్రతల నడుమ ఎండవేడికి తట్టుకోలేక పశుపక్షాదులు చిన్నపిల్లల దగ్గర నుండి ముసలి ముతక వరకు అందరూ ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇట్టి పరిస్థితులలో ప్రజలకు స్వచ్ఛమైన ప్రాణవాయువుని అందించే వృక్షాన్ని నరికి వేయడం ప్రకృతి విరుద్ధ చర్యగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.పరిసర గ్రామ ప్రజలు ఎన్నో పనులకోసం డోన్ పట్టణానికి నిరంతరం రాకపోకలు జరుపుతూ బస్సులకై ఎదురు చూసే సమయంలో కాసేపు ఈ వృక్షంనీ ఆశ్రయించి నీడను పొందుతుంటారు, అటువంటి వారికి ఈ వృక్షం ఎంతో నీడనిచ్చేది అతి ముఖ్యంగా హిందువులకు రావి చెట్టు అనేది దేవతావృక్షంగా పూజిస్తూ సకల దేవత సమూహమైన గురురుపంగా విశ్వాసం కలిగి పూజిస్తారు ఇలా ఇంతమంది మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రకృతిని ధ్వంసం చేసే విధంగా పాలకులు అధికారులు ప్రవర్తించడం సిగ్గు చేటని వారు అన్నారు.ఈ విదంగా పర్యావరణాన్ని నాశనం చేస్తున్న అధికారులపై, మరియు వారికి సపోర్ట్ చేస్తున్న నాయకులపై, కాంట్రాక్ట ర్ల పై న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి ఏ ఈ.నాగరాజు, నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి వేడుకలు

**డోన్, ఫిబ్రవరి 20 (పీపుల్స్ మోటివేషన్):**

పట్టణ సమీపంలో కోట్లవారి పల్లెలోని గంగమ్మ గుడి నిర్మాణ ప్రాంతంలో గంగపుత్రల సంఘ ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి వేడుకలను ఘన ంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగపుత్ర సంఘ గౌరవ అధ్యక్షులు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ హాజరయ్యారు. గంగమ్మ తల్లి గుడిలో పూజలు అనంతరం భీష్మ చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ ప్రెసిడెంట్ బెస్త వెంకటే శ్వర్లు, ప్రజా వైద్యశాల బెస్త మల్లికార్జున, మాధవస్వామి, ప్రవీణ్, రవికుమా ర్, విష్ణు, కృష్ణమూర్తి,పానిపూరి మురళి, మల్లికార్జున, చంద్రుడు, అంజి, రామకృష్ణ, గిరి, సోమయ్య, గంగపుత్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.



## కర్నూలుకు తరలి వెళ్లిన జేఏసీ నాయకులు



**పతికొండ, ఫిబ్రవరి 20 (పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు కర్నూలు పట్టణంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న జేఏసీ ర్యాలీకి మంగళవారం పత్తికొండ నియోజకవర్గం జేఏసీ అధ్యక్షులు సాయిబాబా ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్నికి పెద్ద ఎత్తున జేఏసీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ప్రభుత్వం నుండి మనకు రావాల్సిన బకాయిలను సాధించుకోవడానికి ప్రభుత్వ మెడలైన వొంచి సాధించుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవికుమార్,రంగస్వామి,నాగేంద్ర,శ్రీదర్,రామ్ మోహన్ రెడ్డి,శ్రీనివాసులు,శ్రీ ఆంజనేయ,వరపుత్రుడు, జయరాం,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే

**శ్రీరంగాపూర్/ వనపర్తి, ఫిబ్రవరి 20 (పీపుల్స్ మోటివేషన్):**



వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలంలో బుధవారం ఉదయం 9 గంటలకు శ్రీరంగాపూర్ పట్టణంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి, వనపర్తి డిసిసి అధ్యక్షులు శ్రీరంగాపూర్ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ రావడం జరుగుతుందని కాబట్టి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మండల కమిటీ బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ ఐ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా, రైతు కమిటీ, అన్ని విభాగాల నాయకులకు సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీ బి రాములు యాదవ్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నించిన టిడిపి ఇంచార్జి డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20 (పీపుల్స్ మోటివేషన్)**



ప్రొద్దుటూరు రూరల్ ఈశ్వర్ రెడ్డి నగర్ రాఘవేంద్ర స్వామి గుడి పరిసర ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టే బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలనునిర్విరామంగా 115వ రోజు ప్రజలకు వివరిస్తూ కర పత్రాలను అందజేసిన ప్రొద్దుటూరు టిడిపి ఇంఛార్జి డాక్టర్ జివి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వారి సతీమణి మోనికా రెడ్డి, సోదరి హరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో బెజవాడ అమ్మని, కిరణ్, రామచంద్రారెడ్డి, నందం లక్ష్మీదేవి, ఏరువా హనుమంత్ రెడ్డి, మాజీ సీతారాం రెడ్డి, భరత్ రెడ్డి, పూల ఖాజా, బెజవాడ సుబ్రహ్మణ, పెన్నా నగర్ మజీద్, ప్రొద్దుటూరు రూరల్ మండలం ఉపాధ్యక్షుడు షరీఫ్ కవి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయ భాస్కర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, రాష్ట్రా బిసి సెల్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, ముదిరెడ్డి పద్మనాభ రెడ్డి, మాజీ కులూరు సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, రాజుపాలెం కిరణ్ కుమార్ రెడ్డి, టిఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, 37వ వార్డ్ పొట్టిపాటి గంగాధర్, పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ద్వారకానగర్ కిట్టు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సు%శీ%కర వేణుగోపాల్, 40వ వార్డ్ పటాన్ కాలేజ్ ఛత్రిగడ్డ భాష, అంగడి శ్రీనివాసుల రెడ్డి,ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్, నంగునూరు పల్లె రామకృష్ణ, ఆచార్ల కాలనీ వీర ప్రతాపరెడ్డి,బండారు గురప్ప,చౌటపల్లి శివ నర్సింహులు, 33 వార్డ్ ఉస్మాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జగన్ పాలనలో పట్టణాలే కాదు గ్రామాలలో అభివృద్ధి సూన్యం





**బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి**

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 68వరోజు నంగనూరుపల్లె నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తోపాటు ఈ కార్యక్రమంలో నాయకులు నంద్యాల కొండారెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, యువనాయకులు బచ్చల వీరప్రతాప్, స్థానిక నాయకులు మాజీ ఎంపిటిసి పార్వతమ్మ, వంశీ, మునిస్వామినాయుడు, డీలర్ గురప్ప, టీ గురప్ప, చెల్లుబోయిన రామకృష్ణ, బత్తల బాబు, మల్లిఖార్జున, రామకృష్ణ, కదిరేపల్లి గంగన్న, బైరాగాని రవి, గురుమోహన్, చింతారి వెంకటసుబ్బయ్య, మేకల దస్తగిరి, నాగార్జున, వెంకటసుబ్బయ్య, చావాలి ప్రతాప్, గంగయ్య, మోహన్ నాయుడు, బత్తల రామచంద్రుడు, రాజకుంట మునికుమార్, బాలన్న చౌరి, పెద్దపుల్లన్న, చాపాడు సుబ్బారాయుడు, బైరాగాని తిలక్, మనోహర్, తరుణ్, మేకల శివ, భాస్కర్, నరేంద్ర, డిష్ వెంకటసుబ్బయ్య, చౌడయ్య, ఆదినారాయణ, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి, బోనం గురివిరెడ్డి, మార్తల గురివిరెడ్డి, గోపవరం లక్ష్మణ్, శెట్టిపల్లె భాస్కర్, బద్వేలి రవీంద్రారెడ్డి, సాంబశివుడు, జక్కా సింగారయ్య, చీమల రాజశేఖరరెడ్డి, సుబ్బారెడ్డి, వద్ది ఓబులేసు, చెల్లుబోయిన రామకృష్ణ, నక్కలదిన్నె సుబ్బారెడ్డి, శివ శెట్టిపల్లె, భాసకర్రెడ్డి, వంగల నారాయణరెడ్డి, రాజుపాలెం శివారెడ్డి, దస్తగిరి, రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి, చౌటపల్లె కన్నయ్య, జిసిపుల్లయ్య, నారాయణ, సత్యనారాయణ, ప్రతాపరెడ్డి, భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ వద్దిరెడ్డి రామామునిరెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య కేశేపల్లి నాగరాజు గూడామల్లి ఈశ్వరరెడ్డి కేశేపల్లి నాగరాజు మద్దిలేటి రాజుపాలెం సంజీవరెడ్డి ఈశ్వరరెడ్డి నగర్ రామచంద్రారెడ్డి హనుమంతరెడ్డి పొట్టిపాడు ప్రతాప్ చౌటపల్లె కన్నయ్య నారే ప్రతాప్ వెంకటసుబ్బయ్య నంగనూరుపల్లె రామకృష్ణ వీరుడు వెంకటస్వామి రాచమళ్ళ శ్రీనివాసులు చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య సుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి ద్వారకచర్ల రాఘవరెడ్డి భోగాల గంగిరెడ్డి గండ్లూరు రమణ గూడామల్లి రిటైర్డ్ డిఇ శివారెడ్డి మార్తల గురివిరెడ్డి నంద్యాల ముకుందరెడ్డి చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య నక్కలదిన్నె సుబ్బారెడ్డి వద్దిఓబుళేసు దోడియం వెంకటసుబ్బారెడ్డి ఉప్పలూరు శ్రీనివాసులరెడ్డి వెంకటస్వామి బిబాబు చౌటపల్లె రమణారెడ్డి ఈశ్వరరెడ్డి నక్కలదిన్నె దానియేలు మైనార్టీ నాయకులు గఫార్ సొద్దలదిన్నె దస్తగిరి ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రూపాయి అవినీతి అయినా నిరూపిస్తావా

- **లోకేశ్‌కు మంత్రి గుడివాడ అమర్నాథ్ సవాల్**
- **గుడ్డుకు రిటర్న్ గిఫ్ట్..పప్పుకు తోడు ఉప్పూకారం**

**అనకాపల్లి,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

తాను ఒక్క రూపాయి అవినీతి చేశానని నిరూపిస్తే.. పూర్తిగా రాజకీయాల నుంచి తప్పుకొంటానని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తనకు గుడ్డు గిఫ్టుగా పంపించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కౌంటర్ గా ఆయన ఓ కుండలో పప్పును తీసుకొచ్చి.. దీన్ని నారా లోకేశ్ కు గిఫ్ట్ గా పంపిస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు ఉప్పు, కారం కూడా పంపిస్తున్నానని అన్నారు. దీన్ని వారే వచ్చి తీసుకెళ్లినా.. లేక ఎవరైనా ఆయనకు తీసుకెళ్లి ఇవ్వొచ్చని తెలిపారు. తాను లోకేశ్ లా బ్యాక్ డోర్ పొలిటీషియన్ కాదని.. రాజకీయాల్లో 18 ఏళ్లు కష్టపడి సీఎం జగన్ దయ వల్ల మంత్రి అయ్యానని స్పష్టం చేశారు. నారా లోకేశ్ కంటికి అనకాపల్లి అభివృద్ధి కనిపించలేదా.? అంటూ మంత్రి అమర్నాథ్ మండిపడ్డారు. 'సిగ్గు, లజ్జ లేని వ్యక్తులు చంద్రబాబు, లోకేశ్. 420 వాళ్లను పక్కన పెట్టుకొని లోకేశ్ 420లా మాట్లాడుతున్నారు. మీ అన్న పవన్ విసన్నపేట వెళ్లి ఏమీ చేయలేకపోయారు. నువ్వేం చేస్తావు. సారాయి, గంజాయి తాగిన వాళ్లు నా గురించి మాట్లాడుతున్నారు. స్మగ్లర్లు, వీరప్పన్ లు లోకేశ్ వెంట ఉన్నారు. అయ్యన్న గంజాయి డాన్ అని గంటా ఎప్పుడో చెప్పారు. బంధుత్వాల గురించి మాట్లాడడానికి లోకేశ్ కు సిగ్గు లేదా.?' అంటూ ధ్వజమెత్తారు. లోకేశ్, చంద్రబాబు కుర్చీలను ఎప్పుడో మడత పెట్టేశామని.. రెడ్ బుక్ అంటూ ఊదరగొట్టే లోకేశ్ కు అందులో మొదటి పేజీ కూడా ఓపెన్ చేసే అవకాశమే రాదని ఎద్దేవా చేశారు. లోకేశ్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని.. ఆ ఎర్ర బుక్ ను తీసి ఎక్కడ మడత పెట్టుకుంటారో లోకేశ్ ఇష్టమేనని వ్యాఖ్యానించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అనకాపల్లిలోని శంఖారావం సభలో మాట్లాడుతూ.. మంత్రి అమర్నాథ్ పై

విమర్శలు గుప్పించారు. గుడ్డు పాలసీతో అంతర్జాతీయంగా ఏపీ పరువు తీసిన అమర్నాథ్ కు కోడిగుడ్డు అవార్డు పంపుతున్నట్లు చెప్పారు. 'అమర్నాథ్ అన్నకు ఈ అవార్డు పర్ఫెక్ట్ గా సరిపోతుంది. అందుకే జాగ్రత్తగా డెలివరీ చేయమని చెబుతున్నా. పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న అమర్నాథ్ చిన్న వయసులోనే మంత్రి అయ్యారు. నేను ఈ సభ వేదికగా అడుగుతున్నా. మీ నియోజకవర్గంలో కనీసం ఒక్కరికైనా ఉద్యోగం ఇప్పించారా.? ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా.?' అని లోకేశ్ నిలదీశారు.

## నేడు యధావిధిగా రైతుల నిరసనలు

- **ఢిల్లీ సరిహద్దుల్లోనే మకాం వేసిన నేతలు**
- **శాంతియుత నిరసనకు మాత్రమే దిగుతామని వెల్లడి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

తమ డిమాండ్లను పరిష్కరించలేదనే కారణంతో ఢిల్లీ సరిహద్దులో రైతుల పోరాటాలు ఉధృతం అయ్యే అవకాశం ఉంది. మూడు రకాల పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్తిని పాత ఎంఎస్పీకి కొనుగోలు చేయాలన్న ప్రభుత్వం ఐదేళ్ల ప్రతిపాదనను తిరస్కరించిన రైతులు బుధవారం తమ నిరసనలను పునఃప్రారంభించనున్నారు. ఈ తరుణంలో పోలీసులు మోహరించిన టియర్ గ్యాస్ షెల్స్‌ను ఎదుర్కొనేందుకు ఇనుప కవచాలు, జనపనార బస్తాలతో శంభు సరిహద్దులో – పంజాబ్, హరియాణా రైతులు మోహరించారు. పోలీసులు తమ పోరాటానికి అడ్డుతగులుతారని భావించిన రైతులు ఈ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దేశ రాజధానిలో జర్నలిస్టులకు అధికారులు ఐడీ కార్డులు జారీ చేశారు. శాంతియుతంగా ఢిల్లీ వైపు పాదయాత్ర కొనసాగిస్తామని రైతులు చెబుతున్నారు. మాపై బల ప్రయోగం చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. మేము శాంతియుతంగా నిరసన తెలియజేయాలనుకుంటున్నాం' అని రైతులు చెప్పారు. ప్రభుత్వం రెండు లేదా మూడు పంటలకు మాత్రమే కనీస మద్దతు ధరను వర్తింపజేయడం, మిగతా పంటలు పండిస్తున్న రైతులను పట్టించుకోక పోవడం సరైనది కాదు అని రైతు సంఘాల నేత సర్వన్ సింగ్ పందేర్ అన్నారు. 200 సంఘాల మద్దతుతో రైతులు ఫిబ్రవరి 13న ఢిల్లీలో పాదయాత్ర ప్రారంభించారు. శంభు సరిహద్దు వద్ద గుమిగూడిన నిరసనకారులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. మార్కెట్‌లోని అస్థిరతల నుంచి రైతులను రక్షించేందుకు ఉద్దేశించిన ఎంఎస్పీపై చట్టం చేయాలనే ప్రధాన డిమాండ్‌తో రైతులు నిరసనలు తెలుపుతున్నారు. రుణమాఫీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, గతంలో జరిగిన నిరసనలో తమపై పెట్టిన పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని, ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో మృతి చెందిన రైతులకు న్యాయం చేయాలని కర్షకులు కోరుతున్నారు.

## ఔటర్‌పై కారు బోల్తా: ఒకరు మృతి

**హైదరాబాద్,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

నార్సింగ్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది... మంగళవారం తెల్లవారుజా మున కారు బీభత్సం సృష్టించింది. అవుటర్ రింగ్ రోడ్డుపై నుంచి కిందకు పడిపోయింది. అవుటర్ రింగ్ రోడ్డుపై నుంచి అత్యంత వేగంగా వచ్చిన కారు.. అటవీ ప్రాంతంలోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఒకరు మృతి చెందగా.. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కారు ప్రమాదా నికి అతివేగమే కారణంగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న నార్సింగ్ పోలీసులు సంఘటన ప్రదేశా నికి చేరుకుని సమీక్షించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, క్షతగాత్రలును కూడా సమీప ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కర్నూల్లో ఈనాడు కార్యాలయం పై దాడి అప్రజాస్వామికం

- **దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఎం బృందం**



**కర్నూలు, ఫిబ్రవరి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా లేక రౌడీల రాజ్యం పరిడవిల్లుతోందా అనేది అర్థం కాకుండా పోతోందని సిపిఎం నాయకులు విమర్శించారు. గురువారం సాయంత్రం ఈనాడు కార్యాలయం పై జరిగిన దాడి అరాచకత్వాన్ని తలపిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీఎస్ రాధాకృష్ణ, జిల్లా నాయకులు ఎం రాజశేఖర్, ఎండి ఆనంద్ బాబు, నగర నాయకులు కే రామకృష్ణ, ఎన్ జి కృష్ణ విమర్శించారు. దాడికి గురైన ఈనాడు కార్యాలయ పరిసర ప్రాంతాలను సిపిఎం బృందం పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలో వచ్చిన వార్తలను ఆధారంగా చేసుకుని ప్రజాస్వామ్య యుతంగా ఆందోళన చేయవచ్చు కానీ, అనుచర గుంపుతో దాడి చేయడం అనేది పాసవిక చర్య అని వారు విమర్శించారు. వార్త సరైనది కానీ ఎడల, పరువు నష్టం పేరుతో కోర్టుకు వెళ్ళవచ్చునని, దాడి చేయడం అనేది చట్టాన్ని చేతిలోకి తీసుకోవడమేనన్నారు. లేని రాజకీయాన్ని పత్రికా విలేకరులపై పులిమి భౌతిక దాడులకు తెగబడడం సరైంది కాదన్నారు. దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని, దాడులకు వ్యతిరేకంగా జరిగే ఆందోళనలకు సంపూర్ణ సంఘీభావాన్ని వారు ప్రకటించారు.



## ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం ఏర్పడనుందా..? జర్నలిస్టులకు, పత్రికా యాజమాన్యాలకు రక్షణ లేదా..?

- **బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి జరుగకపోగా, అభివృద్ధి, సంక్షేమం పేరుతో అప్పులు, ఆర్థిక లోటుతో దివాలా తీసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అనే విషయం తెలిసిందే. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ నిన్న కాక మొన్న అనంతపురం జిల్లాలో రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభ సందర్భంగా వైసీపి నాయకులు , అల్లరి మూకలు ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడి జరిగిన సంఘటనను మరువకముందే కర్నూలు జిల్లాలో ఈనాడు దినపత్రిక కార్యాలయంలో మరొక అనూహ్య సంఘటన వెలుగులోకి రావడం ప్రజాస్వామ్య వ్యవస్థకే అవమానకరం కారణాలు ఏమి అయిన అందులో వృత్తి ధర్మం పాటించే ఉద్యోగులు,పత్రికావిలేకరులు, పత్రికా యాజమాన్యాలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం ఇలాంటి సంఘటనలు జరుగకుండా ప్రజాస్వామ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని పూర్వ సివిల్స్ విద్యార్థి నాయకులు, జర్నలిస్టు మరియు బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున పేర్కొన్నారు అలాగే సమాజంలో మానసిక ప్రశాంతత కొనసాగాలంటే చదువుకున్న యువతతో పాటు, సోషల్ మీడియా వేదికగా పలు సామాజిక న్యాయం సేవ కోసం కృషి చేసే మేధావి వర్గాలు అన్ని ఒక్క తాటిపైకి వచ్చి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరడం జరిగింది. ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉండాలి అంటే ఇలాంటి సంఘటనలు జరిగేలా ప్రోత్సహించే వాళ్లపై మరియు దాడులు చేసే వారిపై కేసులు నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా అన్ని రకాల చట్టాలను పటిష్టంగా అమలు చేయడంతో పాటు, రాజకీయాలకు అతీతంగా పని చేస్తూ నిజానిజాలను వెలుగులోకి తీసుకొచ్చే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, పత్రికా విలేకరులు, పత్రికా యాజమాన్యాలపై, సంస్థలపై ఇలాంటి సంఘటనలు జరుగకుండా ప్రజాస్వామ్య పరిరక్షణకు కోసం అధికార్లతో పాటు,సమాజంలో బాధ్యత గల పౌరులు,యువకులు, ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# యూటర్న్ తీసుకున్న మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే

- సిఎం జగన్ సమక్షంలో తిరిగి వైసిపి గూటికి
- కండువా కప్పి ఆహ్వానించిన వైఎస్ జగన్
- మంగళగిరిలో ఎవరు నిలబడ్డా గెలిపిస్తా
- కాంగ్రెస్‌లో పద్ధతీపాడూ లేదంటూ విమర్శలు

**అమరావతి,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

మంగళగిరి ఎమ్మెల్యే ఆల్ల రామకృష్ణారెడ్డి యూటర్న్ తీసుకున్నారు. తిరిగి వైసిపి గూటికి చేరారు. సిఎం జగన్‌ను కలిసి మళ్లీ పార్టీలో చేరారు. నీవే దిక్కంటూ మోకరిల్లారు. గతేడాది చివర్లో వైసీపీ నుంచి వైదొలిగి, అదే సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి తిరిగి సొంత గూటికి చేరారు. మంగళవారం మధ్యాహ్నం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో మళ్లీ పార్టీలో చేరారు. సీఎం జగన్ కండువా కప్పి ఆర్కేను పార్టీకి ఆహ్వానించారు. వైఎస్ షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ అయిన తర్వాత ఆళ్ల రామక్రిష్ణా రెడ్డి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. కొద్ది రోజులకే కాంగ్రెస్ పార్టీ నుంచి తిరిగి వైసీపీలోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. మంగళవారం ఆళ్ల.. సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరిన తర్వాత తన సన్నిహితులతో కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ ని తిట్టమని కాంగ్రెస్ పార్టీ ఆదేశించిందని.. అది తనకు నచ్చలేదని అన్నారు. జగన్ తనను రెండు సార్లు ఎమ్మెల్యే చేశారని అన్నారు. కాంగ్రెస్ లో పద్ధతి పాడు ఏమి లేదని అన్నారు. 'రాజకీయాల్లో రాజకీయం గురించి మాట్లాడాలి.. కాంగ్రెస్ పార్టీ కానీ షర్మిల విధానం అలా లేదు కేవలం వ్యక్తిగతంగానే ఉంటుంది. ఈ విషయంపై ఎన్నోసార్లు ఆమెతో పాటు పార్టీకి చెప్పి చూసాను కానీ వినలేదు. జగన్ పై వ్యక్తిగతంగా వెళ్లడం నాకు నచ్చలేదు అందుకే ఆమెతో నడవడం ఇష్టం లేక సొంత గూటికి వస్తున్నా' అని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి సన్నిహితులతో అన్నట్లు తెలిసింది. 'వైఎస్ఆర్ సీపీ నాకు అన్ని రకాల అండగా ఉంది. రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఇచ్చిన పార్టీ. ఏది ఏమైనా మంగళగిరిలో వైసీపీ అభ్యర్థి బీసీ సామాజికవర్గం నుంచే. వైసీపీ అంటే అభిమానం కాబట్టే తిరిగి వైసీపీలోకి వచ్చాను. రెండు నెలలు పార్టీకి దూరంగా ఉండవలసి వచ్చింది. 2019లో ఏవిధంగా ఓ ఓసి వర్గం చేతిలో ఓటమి చెందాడో అదే విధంగా 2024 ఎన్నికల్లో కూడా లోకేష్ బీసీ అభ్యర్థి చేతిలో ఓటమి తథ్యం. పేదలకు మంచి జరగకూడదన్నదే విపక్షాల ప్రయత్నం. విపక్షాల ప్రయత్నం ఫలించకూడదనే తిరిగి వైసీపీలో చేరాను. మంగళగిరిలో వైసిపి అభ్యర్థిగాఎవరిని బరిలో నిలబెట్టినా గెలిపిస్తా. రాజశేఖర్ రెడ్డి బాటలో నడుస్తున్న వ్యక్తి జగన్. మరోసారి మంగళగిరిలో బీసీ అభ్యర్థి చేతిలో నారా లోకేష్ ఓటమి ఖాయం. మంగళగిరి వైసీపీ అభ్యర్థి ఏవరనేది అధిష్టానం చూసుకుంటుందని ఆర్కే అన్నారు. మంగళగిరిలో వైసీపీ ఎవర్ని బరిలో నిలిపినా సహకరిస్తా.. మళ్లీ వైసీపీ విజయానికి కృషి చేస్తా.. 2024ఎన్నికల్లో బీసీ వ్యక్తి చేతిలో టీడీపీ ఓటమి ఖాయం.. అంటూ ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో నడుస్తున్న వ్యక్తి జగన్ అంటూ ఆర్కే ప్రశంసలు కురిపించారు. మరో 20, 30ఏళ్లు జగన్ సీఎంగా ఉండాలంటూ ఆర్కే ఆకాక్షించారు. జగన్ ఉంటే పేదవాళ్ల జీవితాలు అద్భుతంగా మారతాయన్నారు. వై నాట్ 175, క్లీన్‌స్వీప్ 25 సుసాధ్యం కావాలంటూ ఆశాభావం వ్యక్తంచేశారు. అనుకోకుండా 2నెలలు పార్టీకి దూరంగా ఉండాల్సి వచ్చిందని.. రాష్ట్రంలో పేదలకు మంచి జరగకూడదన్నదే విపక్షాల పట్టు అంటూ విమర్శలు కురిపించారు. విపక్షాల ప్రయత్నాలు ఫలించకూడదనే వైసీపీలోకి వచ్చానంటూ ఆర్కే వివరించారు.కాగా.. పార్టీలో చేరిన అనంతరం ఆర్కేకు మంగళగిరిలో పార్టీ గెలుపు బాధ్యతను అప్పగించారు జగన్. అలాగే పొన్నూరులోనూ అభ్యర్థి ఎంపిక, గెలుపు బాధ్యత ఆర్కేకే ఇచ్చారు..! గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఆర్కే కీలక పాత్ర పోషించాలని కోరారు. ఆర్కే చేరికతో మంగళగిరిలో వైసీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

## సుప్రీంలో బిజెపికి చెంపదెబ్బ

- చండీఘుడ్ మేయర్ ఎన్నిక రద్దు
- ఆప్ అబ్యర్థిని విజేతగా ప్రకటించి ధర్మాసనం
- రిటర్నింగ్ అధికారి తీరుపై ధర్మాసనం ఆగ్రహం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

చండీగఢ్ మేయర్ ఎన్నిక చెల్లదంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఈ మేరకు చండీగఢ్ మేయర్ ఎన్నిక ఫలితాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆప్ అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసేందుకు ఉద్దేశపూర్వంగా వ్యవహరించారని స్పష్టంగా తెలుస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆ ఎన్నికలో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు.. ఆ ఎన్నిక చెల్లుబాటు కాదని వ్యాఖ్యానించింది. రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్ వ్యవహరించిన తీరుపై తీవ్రంగా స్పందించింది. జనవరి 30న నిర్వహించిన చండీగఢ్ మేయర్ ఎన్నికలో తగినంత సంఖ్యా బలం(16) లేకపోయినా భాజపా మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ అనూహ్య విజయం సాధించారు. మెజారిటీకి అవసరమైన కౌన్సిలర్ల బలం(20) ఉన్నప్పటికీ ఆప్- కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో పట్టపగలే మోసం జరిగిందని దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఎన్నికల అధికారి బ్యాలెట్ పత్రాలపై పెన్నుతో ఏదో రాసి.. వాటిలో కొన్నింటిని చెల్లకుండా చేశారని కాంగ్రెస్, ఆప్‌లు ఆరోపించాయి. ఆప్ కౌన్సిలర్ వేసిన పిటిషన్‌ను విచారించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తు పెట్టిన బ్యాలెట్ పేపర్లను పరిశీలించింది. 'ఈ బ్యాలెట్ పత్రాలు పాడైపోయినవని మీరు చెప్పారు. అది ఎక్కడో చూపించగలరా..?' అంటూ మసీహ్‌ను ప్రశ్నించింది. 'అవి ఆప్ అభ్యర్థి పేరిట వచ్చాయి. వీడియోలో కనిపిస్తున్నట్లు వాటిపై ఈ అధికారి గీత గీశారు ' అని వెల్లడించిన సీజేఐ.. ఆ పేపర్లను కోర్టులోని ఇరుపక్షాల న్యాయవాదులకు చూపించారు. అలాగే లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన వీడియోను మరోసారి వీక్షించారు. మాసిహ్ చర్యలపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సీజేఐ.. లెక్కింపు వీడియోను మరోసారి ప్లే చేయమన్నారు. 'అందరినీ ఈ వీడియో చూడనివ్వండి. జీవితంలో వినోదం మంచిదే. అయితే కౌంటింగ్ వీడియో మొత్తం వేయాల్సిన పనిలేదు. అంతా వేస్తే.. సాయంత్రం 5.45 గంటల వరకు ఇక్కడే ఉంటాం' అని సరదాగా మాట్లాడారు. ఎనిమిది చెల్లిన ఓట్లు ఉన్నాయని, కాబట్టి మళ్లీ లెక్కించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఓట్ ట్యాంపరింగ్ ఆరోపణలపై మంగళవారం విచారణ జరిపిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. జనవరి 30న చండీగఢ్ మేయర్ ఎన్నికలు జరిగాయి. కార్పొరేషన్‌లో 35 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో ఆప్-కాంగ్రెస్ కూటమికి 20, బీజేపీకి 14, ఎస్ఏడీకి ఒక కౌన్సిలర్ ఉన్నారు. మేయర్ ఓటింగ్ సందర్భంగా ఆప్-కాంగ్రెస్ కూటమికి చెందిన 8 మంది కౌన్సిలర్ల ఓట్లను చెల్లనివిగా ఆర్వో అనిల్ మాసిహ్ ప్రకటించారు. బీజేపీ మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్‌ను విజేతగా ప్రకటించారు. బ్యాలెట్ పేపర్లపై రిటర్నింగ్ అధికారి అనిల్ మాసిహ్ ఎక్స్ మార్క్ పెడుతున్నట్లు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజీలో రికార్డ్ అయింది. ఈ వీడియో బయటకు రావడంతో రాజకీయంగా తీవ్ర కలకలం రేగింది. దీంతో ఆప్ కౌన్సిలర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారం పై మంగళవారం మరోసారి విచారణ జరిపిన ధర్మాసనం అనిల్ మాసిహ్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్దేశపూర్వకంగానే బ్యాలెట్ పేపర్లను కొట్టివేశారని మండిపడింది. ఈ క్రమంలో ఆ 8 ఓట్లను కూడా లెక్కలోకి తీసుకుని మరోసారి మొత్తం ఓట్ల లెక్కింపు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.

## బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం

▶ (మొదటి పేజీ తరువాయి)

భాజపా విజయ సంకల్పయాత్రలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలోని అత్యధిక లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా కృష్ణాలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ యాత్రను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మక్తల్‌లో కృష్ణా నది వద్ద కృష్ణమ్మ విగ్రహానికి పూజలు చేసి బీజేపీ విజయ సంకల్ప యాత్రను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు డీకే అరుణ, ఏపీ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్సిటీకి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. పదేళ్ళలో కేంద్రం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యాత్రల్లో ప్రజలకు వివరిస్తామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు. కాంగ్రెస్ చేయబోయేది ఏమీ లేదు. బీజేపీపై ప్రజలకు విశ్వాసం ఉంది. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి మెజార్టీ ఎంపీ సీట్లు గెలుస్తాం. కంటి వైద్యం కోసమో కాంగ్రెస్ అధిష్టానాన్ని కలవడం కోసమో కేసీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు ఉంది. బీఆర్ఎస్‌తో మాకు పొత్తు ప్రసక్తే లేదు' అని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఒక్క వరంగల్ తప్ప రాష్ట్రంలోని 17 ఎంపీ నియోజకవర్గాల్లో బీజేపీ విజయసంకల్ప యాత్రలు క్లస్టర్ల వారిగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆయన శంఖారావం పూరించారు. ఆ పార్టీ రాష్ట్రాన్ని ఐదు క్లస్టర్లుగా విభజించి యాత్రలను కొనసాగించనుంది. 17 పార్లమెంటు నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కి.మీ మేర యాత్రలు నిర్వహించనున్నారు. 106 సమావేశాలు, 102 రోడ్ షోలు ఇతర కార్యక్రమాలు ఉంటాయి. మార్చి 2న ఇవి ముగియనున్నాయి. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ కుంభకోణాలు, భారాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తామని భాజపా నేతలు తెలిపారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. మోడీ నినాదాలు కూడా మిన్నంటాయి. ఇదిలావుంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉండదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. ఈ కీలక సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తాయంటూ కొద్ది రోజులుగా ఓ ప్రచారం జోరుగా జరుగుతోంది. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఈ పొత్తు ప్రచారానికి ఎంత గట్టిగా బ్రేకులు వేయాలని చూస్తున్నా అది ఆగడం లేదు. రెండు పార్టీలు ఈ వార్తలను కొట్టి పారేస్తున్నప్పటికీ అది ఇప్పటికే జనంలోకి బలంగా వెళ్లిపోయింది. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న ప్రచారం, నినాదం ఆ రెండు పార్టీలను బాగా దెబ్బ తీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు ప్రచారం వెళ్లిపోవడంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో డ్యామేజ్ మరింత ఎక్కువగా ఉంటుందని బీఆర్ఎస్, బీజేపీ భయపడుతున్నాయి. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. ఈ పొత్తుల ప్రచారానికి ఎలాగైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తు వార్తలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇదంతా కుట్రపూరిత ప్రచారం అంటూ ఆయన ఆరోపించారు.




## ఇక రెండు సార్లు బోర్డు పరీక్షలు

- 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు
- టెన్త్, ఇంటర్ పరీక్షలపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

పదో తరగతి, ఇంటర్ బోర్డు పరీక్షలకు విద్యార్థులు రెండుసార్లు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో పీఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బోర్డు పరీక్షలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2020లో తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యా విధానంలో విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడం ఒకటని, ఈ క్రమంలో విద్యార్థులు రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరం నుంచి రెండుసార్లు 10, ఇంటర్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. గత ఏడాది ఆగస్టులో విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన కొత్త కరికులం ఫ్రేమ్‌వర్క్ ప్రకారం.. విద్యార్థులు మంచి పనితీరు కనబరిచేందుకు తగినంత సమయం ఇవ్వడానికి బోర్డు పరీక్షలు సంవత్సరానికి కనీసం రెండుసార్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా ఉంచడం, నాణ్యమైన విద్యతో వారిని సంపన్నం చేయడం, విద్యార్థులను సంస్కృతితో అనుసంధానం చేయడం, భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడం జాతీయ విద్యా విధానం ఉద్దేశమన్నారు. ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ మాతృభాషలో చదుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించిన కేంద్రం రాబోయే మూడేళ్లలో అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. ఈ మేరకు ట్రాన్స్‌లేషన్ చేయాలని ఎన్‌సీఈఆర్‌టీ, యూజీసీ, ఏఐసీటీఈ, ఇగ్నో, జాతీయ సార్వత్రిక విద్యా పీఠం (ఔఎక్షా)తోపాటు కేంద్రీయ విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీలు, సెంట్రల్ వర్సిటీలను విద్యాశాఖ ఆదేశించింది. మాతృభాషలో చదువుకోవడాన్ని ప్రోత్సహించాలని జాతీయ నూతన విద్యా విధానం-2020 సిఫారసు చేసిన విషయం తెలిసిందే. బీటెక్ కోర్సులనూ ప్రాంతీయ భాషల్లో బోధనకు ఏఐసీటీఈ దేశవ్యాప్తంగా అనుమతి ఇస్తుండగా.. మధ్యప్రదేశ్‌లో ఎంబీబీఎస్ కోర్సు హిందీ మాధ్యమంలో ఇప్పటికే ప్రారంభమైంది. పీఎంశ్రీ పథకంపై కేంద్రమంత్రి మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్‌లోని 211 పాఠశాలలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అప్‌గ్రేడ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కోదానికి రూ.2కోట్లు వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇస్తుందని, నాలుగేళ్లలో జరిగే ఈ ఈవెంట్‌లో దేశానికి 10శాతం పతకాలు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అ÷-లథెట్ల నుంచే రావాలని ఆకాంక్షించారు. ఇందుకోసం రాష్ట్రంలోని క్రీడాకారులు ఈ ఏడాది నుంచే సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణలో మూడు రాజ్యసభ సీట్లు ఏకగ్రీవం

- రేణుకాచౌదరి,అనిల్, వద్దిరాజుల ఎన్నిక

**హైదరాబాద్,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహారణ గడువు మంగళవారం సాయంత్రం ముగియడంతో తెలంగాణ నుంచి పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో 3 స్థానాలకు కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఒకరు బరిలో నిలవగా.. ఎన్నిక ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే శ్రమజీవి పార్టీ తరఫున జాజుల భాస్కర్, భోజరాజు కోయల్కర్, స్వతంత్ర అభ్యర్థిగా కిరణ్ రాథోడ్ లు నామినేషన్లు వేశారు. అయితే, రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేయాలనుకునే ఒక్కో అభ్యర్థికి కనీసం 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు మినహా మిగిలిన ముగ్గురికీ మద్దతుగా ఎమ్మెల్యేలెవరూ సంతకాలు చేయలేదు. ఈ క్రమంలో ఆ ముగ్గురి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించనున్నారు. రేణుకాచౌదరి రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా పేరు పొందారు. 1984లో టీడీపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. 1986లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో బంజారాహిల్స్ నుంచి కార్పొరేటర్ గా గెలిచారు. 1986 నుంచి 98 వరకూ రెండుసార్లు రాజ్యసభ సభ్యురాలి గా పని చేశారు. 1999, 2004లో ఖమ్మం లోక్ సభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. హెచ్ డీ దేవెగౌడ ప్రభుత్వంలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2004లో కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా, 2006 నుంచి కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2009 ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ నుంచి పోటీచేసి నామా నాగేశ్వరరావు చేతిలో ఓటమి పాలయ్యారు. సికింద్రాబాద్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్.

## రైతులకు భారంగా కూలీ రేట్లు

- ఇతర రాష్ట్రాల కూలీల రాకతో పెరగిన ఖర్చు
- పెట్టుబడి పెరగడంతో ఆందోళనలో మిర్చి రైతు

**ఖమ్మం,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):**

మిర్చి రైతులను కూలీల కొరత వేధిస్తోంది. ఓ వైపు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాక ఆందోళనలు చెందుతుంటే పంట ఏరడానికి కూలీల సమస్య తీవ్రంగా మారింది.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొన్ని రోజులుగా మిర్చీ కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో స్థానికంగా కూలీలు దొరుకకపోవడంతో రైతులు ప్రత్యా మ్నాయ మార్గాలు వెతుకుతున్నారు.ఖర్చు భారమైనా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. వరంగల్, ఖమ్మం ఉమ్మడి రెండు జిల్లాలో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు సుమారు 25 వేల మందికి పైగానే పని చేస్తున్నారు. ఈ ఏడాది మిర్చీ పైరుపై వైరస్‌ల ప్రభావం ఎక్కువగా ఉండడంతో నివారణకోసం రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారు. దాంతో సాగుకే ఖర్చు తడిసి మోపెడైంది. పంట బాగానే పండినా కూలీల కొరతతో సకాలంలో పంటను తీసుకోలేకపోతున్నారు. స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ లకు చెందిన సుమారు వేల మంది కూలీలు మిర్చీ కోతలు చేపడుతున్నారు. తమ పంటను కోసి విక్రయిం చేందుకు తొందర పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఖర్చు భారమైనా ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొస్తున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పంటను పండించిన మిర్చీ రైతులకు స్థానికంగా కూలీలు దొరక్క పోవడంతో పొరుగు రాష్ట్రాలకు ప్రయాణమై వలస కూలీలను మిర్చీ కోతలకు తీసుకు రావడం వారికి అదనపు భారంగా మారింది. పంట పండించడానికి అప్పో సప్పో చేసి రైతులు పెట్టుబడులు పెట్టారు. కానీ చేతి కందిన పంటను కోయించడా నికి కూలీలు దొరక్క పోవడంతో నానా ఆగచాట్లు పడాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని అధిగ మించడానికి అన్నదాతలు వలస కూలీలపై ఆధారపడక తప్పడం లేదు. దీంతో రైతులకు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. మిర్చి కోతలకోసం వచ్చే కూలీలు ఖమ్మం జిల్లాతోపాటుగా ఉమ్మడి వరంగల్, నల్లగొండ, గుంటూరు తదితర జిల్లాలకు కూడా వెళ్తుంటారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# బిజెపి బండారం బయటపడింది

- సుప్రీం తీర్పును స్వాగతించిన ఆప్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):

చండీగఢ్ మేయర్ ఎన్నికల ఫలితాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆమ్ ఆద్మీ పార్టీ సంతోషం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టులో బీజేపీ బండారం బయటపడిందంటూ ఆ పార్టీ విమర్శలు గుప్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీ మంత్రి, ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ.. ఇంత చిన్న ఎన్నికల్లోనే కేంద్ర ప్రభుత్వం, బీజేపీ దోపిడీకి పాల్పడిందంటే.. అది పెద్ద ఆందోళన కలిగించే విషయమేనని అన్నారు. ఇదే సమయంలో ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడినందుకు సుప్రీంకోర్టుకి ధన్యవాదాలు అని ఎక్స్ వేదికగా ఆయన రాసుకొచ్చారు. దిలావుండగా.. జనవరి 30వ తేదీన జరిగిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో తగినంత సంఖ్యా బలం(16) లేకపోయినప్పటికీ బీజేపీ మేయర్ అభ్యర్థి మనోజ్ సోంకర్ విజయం సాధించారు. మెజారిటీకి అవసరమైన కౌన్సిలర్ల బలం(20) ఉన్నా.. ఆప్-కాంగ్రెస్ కూటమి అభ్యర్థి కుల్దీప్ కుమార్ మాత్రం ఓటమి పాలయ్యారు. దీంతో.. ఈ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. ఆప్ అభ్యర్థి అయిన కుల్దీప్‌ను విజేతగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసేందుకు.. ఉద్దేశపూర్వకంగా వ్యవహరించారని స్పష్టంగా తెలుస్తోందని తెలిపింది. ఈ సందర్భంగా.. రిటర్నింగ్ అధికారి కొట్టివేత గుర్తు పెట్టిన బ్యాలెట్ పేపర్లను ధర్మాసనం పరిశీలించింది. అనంతరం లెక్కింపు ప్రక్రియను సంబంధించిన వీడియోని మరోసారి వీక్షించారు.

# కళ్యాణమస్తు ప్రతిష్టాత్మక కార్యక్రమం

- అక్షరాస్యత పెరిగింది..భరోసా కలిగింది
- మంత్రి మేరుగ నాగార్జున వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):

కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం మన రాష్ట్రంలో గొప్ప ప్రెస్టీజియస్ పథకం అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. వైఎస్సార్ , ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలో గౌరవ ప్రదంగా వివాహం నిర్వహించుకునేలా ఏర్పాటుచేసిన కార్యక్రమం అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమం జరుగుతుంటే ప్రతిపక్షాలు ఇప్పటికీ కళ్ళుండీ కబోదుల్లా కళ్యాణమస్తు తీసేశారంటున్నారు, వారికి చెంపపెట్టు ఈ కార్యక్రమం అన్నారు. ఈ మధ్య బెంగళూరులో సామాజిక న్యాయంపై దక్షిణాది రాష్ట్రాలసమావేశం జరిగింది, ఈ కళ్యాణమస్తు కూడా చదువుకు లింక్ అయింది, అన్ని రాష్ట్రాల కన్నా మిన్నగా ఏపీలో నిరక్షరాస్యత తగ్గిందని చెప్పడంతో ప్రతి ఒక్కరూ మన రాష్ట్రాన్ని పొగిడారు. సీఎంగా మీరు చేస్తున్న ఈ గొప్ప విప్లవం సామాజిక విప్లవానికి తెరతీసింది. ఏపీ ప్రజానీకం దీనిని గమనించాలని కోరుకుంటున్నానని వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి జరిగిన వర్చువల్ సమావేశంలో మాట్లాడిన లబ్ధిదారులు ఏమన్నారంటే... మాది నిరుపేద కుటుంబం, మాలాంటి నిరుపేద కుటుంబంలో ఆడపిల్లకు ఇంత సాయం చేస్తున్నందుకు మీకు చాలా ధన్యవాదాలు. అన్నా, నేను ఎస్సీని, పెళ్లి చేయడం అంటే ఈ రోజుల్లో ఎంత భారమో అందరికీ తెలిసిందే, కానీ మీరు నేనున్నా మీకు తోడుగా అనే భరోసా కల్పించారు, మీరు అందరూ చదువుకునేలా చేస్తున్నారు, బాల్యవివాహాలు తగ్గుతున్నాయి, అక్షరాస్యత పెరుగుతుంది, మీ వల్లే ఇదంతా సాధ్యమవుతుంది, మీరు ప్రవేశపెట్టిన అనేక పథకాల వల్ల పేదలు ఆనందంగా ఉన్నారు, మా కుటుంబంలో మేం చాలా లబ్ధిపొందాం, మాకు పథకాలు అందాయి, మీరు ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్ధ, సచివాలయ వ్యవస్ధ చాలా ఉపయోగపడుతున్నాయి, నాడు నేడు ద్వారా కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి చదువులు చెబుతున్నారు, స్కూల్స్ రూపురేఖలు మార్చేశారు, పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నారు, గతంలో రేషన్ కోసం ఎక్కడికో వెళ్ళాల్సి వచ్చేది ఇప్పుడు ఇంటి ముందుకే అన్నీ వస్తున్నాయి, మళ్ళీ మీరే సీఎంగా రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, థ్యాంక్యూ అన్నా అంటూ లబ్ధిదారు అన్నారు.

## ఏపిలో మూడు రాజ్యసభ సీట్లు ఏకగ్రీవం

- ముగ్గురు వైసిపి అభ్యర్థులు ఎన్నిక

అమరావతి,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):

రాజ్యసభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని మూడు రాజ్యసభ స్థానాలను వైఎస్సార్‌సీపీ ఏకగ్రీవంగా దక్కించుకుంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి నామినేషన్లు వేయగా, పోటీగా ఎవరూ నామినేషన్లు వేయలేదు. దీంతో ఈ ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఈ మూడు స్థానాలు గెలుపుతో.. వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య 11కు చేరుకుంది. ఏకగ్రీవమైన రాజ్యసభ సభ్యులకు ఎన్నికల అధికారులు ధృవ పత్రాలను అందించను న్నారు. తాజా ఎన్నికలతో రాజ్యసభలో టీడీపీ జెండా మాయమయ్యే ట్టయింది. పార్టీ ఏర్పడిన 41 ఏళ్ల తర్వాత రాజ్యసభలో టీడీపీ సభ్యులు లేని పరిస్థితి వచ్చింది. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ దీనస్థితికి ఇది నిదర్శనం. తన పార్టీకి బలం లేకున్నా.. చివరి వరకు ఓటుకు కోట్లు ఫార్ములా నమ్ముకున్న చంద్రబాబు.. ఆ ఎత్తులు పని చేయకపోవడంతో ఎన్నికల్లో అభ్యర్థిని దించే పని చెయ్యలేదు.

# రాజ్యసభకు నడ్డా, సోనియాల ఎన్నిక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):

రాజ్యసభఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా సోనియాగాంధీ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నడ్డా గుజరాత్ నుంచి రాజ్యసభకు మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు గుజరాత్ రాష్ట్రం నుంచి బీజేపీ అభ్యర్థులుగా రాజ్యసభ రేసులో ఉన్న గోవింద్ ధోలకియా, డాక్టర్ జస్వంత్‌సిన్హ్ సలామ్‌సిన్హ్ పార్మార్, మయాంక్ నాయక్ సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నడ్డాతో సహా గెలుచిన నలుగురు బీజేపీ అభ్యర్థులల్లో ధోలకియా అత్యంత సంపన్నుడు. వజ్రాల వ్యాపారి అయిన ధోలకియా తన ఆస్తి విలువ రూ.279 కోట్లుగా డిక్లేర్ చేశారు. జేపీ నడ్డా రూ.9.36 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారు. ఈ అభ్యర్థులు ఎవరిపైనా ఎఫ్ఐఆర్‌లు కానీ, క్రిమినల్ విచారణలకు కానీ లేవని అఫిడవిట్‌లో డిక్లేర్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోనియా గాంధీతో పాటు భారతీయ జనతా పార్టీ నేతలు చున్నీలాల్ గారసియా, మదన్ రాథోడ్‌లు రాజస్థాన్ నుంచి ఎగువ సభకు ఎన్నికైనట్టు అసెంబ్లీ సెక్రటరీ మహావీర్ ప్రసాద్ శర్మ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగిసింది. పోటీలో ఇతర అభ్యర్థులు ఎవరూ లేకపోవడంతో ఈ ముగ్గురు నేతలూ పోటీలేకుండానే ఏకగ్రీవంగా పెద్దలసభకు ఎన్నికయ్యారు. షెడ్యూల్ ప్రకారం 56 రాజ్యసభ స్థానాలకు ఈనెల 27న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల పక్రియ ఫిబ్రవరి 8న నోటిఫికేషన్ విడుదలతో ప్రారంభమైంది. 27వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ ఓటింగ్ జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లో 50 మంది సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2న ముగియనుండగా, ఆరుగురి పదవీకాలం ఏప్రిల్ 3న ముగుస్తుంది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికల బరిలో ఉన్న కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారతీయ జనతా పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి ఒక అభ్యర్థి పోటీకి దిగారు. రాష్ట్రం నుంచి మొత్తం ఐదు రాజ్యసభ స్థానాలకు ఐదుగురే పోటీ చేయడంతో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మధ్యప్రదేశ్ విజేతల్లో కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ (బీజేపీ), -మధ్యప్రదేశ్ బీజేపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మాయా నరోలియా (బీజేపీ), వాల్మీకి ధామ్ ఆశ్రమం అధిపతి ఉమేష్ నాథ్ మహరాజ్ (బీజేపీ), కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు బన్సీలాల్ గుర్జర్ (బీజేపీ), -మధ్యప్రదేశ్ కాంగ్రెస్ విభాగం కోశాధికారి అశోక్ సింగ్ (కాంగ్రెస్) ఉన్నారు.



# పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట

- అమిత్‌షా వ్యాఖ్యల కేసులో బెయిల్
- సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత

లక్నో,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యా ఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభి ంచింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తర ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా యూపీలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్.. కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. నాడు బెంగళూరులో మీడి యా సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయా ల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే భాజపా.. ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుందని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా.. భాజపా జాతీయాధ్య క్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యూపీకి చెందిన భాజపా నేత విజయ్ మిశ్రా అదే ఏడా ది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా.. కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కర్ణాటక ఎన్నికల సందర్భంగా బెంగళూరులో హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో విజయ్ మిశ్రా అనే వ్యక్తి సుల్తాన్‌పూర్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో సుల్తాన్ పూర్ లోని జిల్లా సివిల్ కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. మంగళవారం ఈకేసు విచారణకు రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. అనంతరం భారత్ జోడ్ న్యాయ్ యాత్రలో పాల్గొనేందుకు అమేథీకి వెళ్లారు రాహుల్ గాంధీ. భారత్ జోడో న్యాయ్ యాత్ర మంగళవారంలో 38 వా రోజుకు చేరుకుంది. అమేధీ జిల్లాలో ఫురంత్ గంజ్ లతిరిగి ప్రారంభం అవుతుంది. ఈ యాత్ర రాయ్ మంగళవారం రాయ్ బరేలీ, లక్నో మీదుగా సాగనుంది. ఫిబ్రవరి 24 న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఉత్తరప్రదేశ్ లోని మొరదాబాద్ నుంచి ఈ యాత్రలో చేరనున్నారు. 2024 ఏప్రిల్ మే లో లోక్ సభ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో న్యాయ్ యాత్రను చేపట్టింది. ఉత్తరప్రదేశ్ లోని అమేథీ ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోట. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ దాదాపు 55 వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్ కంచుకోట అమేథీని తిరిగి వశం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. అంతేకాదు భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా పార్టీలో వచ్చే లోక్ సభ ఎన్నికల వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది.



# విభజన హామీలకు కార్యరూపం

- ఐఐఎం.ఐఐటీ,ఐషర్ భవనాలకు ప్రారంభం
- జమ్మూ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ
- ఐఐటి హైదరాబాద్ జాతికి అంకితం
- వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ నజీర్, సిఎం జగన్

జమ్మూ,ఫిబ్రవరి20(పీపుల్స్ మోటివేషన్):

దేశంలోని 20 కొత్త కేంద్రీయ విద్యాలయాలు, 13 కొత్త నవోదయ విద్యాలయ భవనాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. జమ్ము కశ్మీర్ నుంచి ఇలాంటి కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. విభజన హామీల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), తిరుపతి జిల్లాలో నెలకొల్పిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఐసర్ ప్రాంగణాలను ప్రధాని మోదీ జమ్మూ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా పాల్గొన్నారు. విశాఖ ఐఐఎంకు సంబంధించి 2016 నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తాత్కాలిక క్యాంపస్ నిర్వహిస్తున్నారు. ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ పరిధిలో స్థలం కేటాయించి మొదటి దశ శాశ్వత భవనాలు పూర్తి చేశారు. తిరుపతి జిల్లా ఏర్పేడుకు సమీపంలోని ఐఐటీ, శ్రీనివాసపురంలోని ఐసర్ భవనాలను పూర్తి చేశారు. ఉమ్మడి ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన పేర్కొన్న మేరకు తిరుపతిలోని ఐఐటీ, ఐసర్ తోపాటు విశాఖలో ఐఐఎం వంటి కేంద్ర విద్యా సంస్థలకు సొంత భవనాలు సమకూరాయి. ఇన్నాళ్లు అద్దె భవనాల్లో కొనసాగిన ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు నేడు సొంత భవనాల్లో కొలువుదీరాయి. ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ గా వీటిని ప్రారంభించారు. శాస్త్ర, సాంకేతిక రంగంలో అద్భుతాలు సృష్టిస్తూ ,

సరికొత్త ఆవిష్కరణలకు తోడ్పాటు అందిస్తూ విద్యావ్యాప్తికి పునాదులు వేస్తున్న తిరుపతి ఐఐటీ, ఐసర్ సంస్థలు నేడు సొంత భవనాల్లో కొలువుదీరాయి. విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేటాయించిన తిరుపతి(ఎతిసబాజీబిటి) ఐఐటీ, ఐసర్ భవనాలు ఇన్నాళ్లు అద్దె భవనాల్లో కొనసాగాయి. తిరుపతి సమీపంలోని ఏర్పేడు సమీపంలో సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఐఐటీ, ఐసర్ భవనాలను నేడు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. 2017లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ ఉన్న సమయంలో జాతీయ విద్యా సంస్థలకు శంకుస్థాపన చేశారు. వీటికి ప్రధాని నరేంద్రమోదీ ఆన్‌లైన్ ద్వారా మంగళవారం జాతికి అంకితం చేశారు. ఏర్పేడుకు సమీపంలోని శ్రీనివాసపురంలోని 255 ఎకరాల విస్తీర్ణంలో ఐసర్ భవనాల నిర్మాణాలు చేపట్టారు. తొలుత తిరుపతికి సమీపంలో తాత్కాలిక తరగతి గదులు నిర్వహిస్తూ వచ్చారు. ప్రస్తుతం రూ.2117 కోట్ల వ్యయంతో ఇక్కడ అత్యాధునికంగా భవనాలు నిర్మించారు. సుమారు 1500 మంది విద్యార్థులు విద్యా భ్యాసం సాగిస్తున్నారు. సాంకేతిక విద్యను విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకురావడంతో పాటు స్థానికతకు ఉపాధి అవకాశాలు లక్ష్యంగా ఐఐటీ ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఏర్పేడుకు సమీపంలోని నంది కొండలను ఆనుకుని సుమారు 578 ఎకరాల్లో ఈ భవన నిర్మాణాలను చేపట్టారు. ఇక్కడ 1550 మంది విద్యార్థులు ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పొందుపరిచిన కేంద్ర విద్యా సంస్థల్లో ఒకటి అయిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం శాశ్వత క్యాంపస్‌ను మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. 2015 నుంచి ఐఐఎం విశాఖ కార్యకలాపాలను ఆంధ్రా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. శాశ్వత భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశాఖ శివారు ఆనందపురం, గంభీరం పరిసర ప్రాంతాల్లో 241.50 ఎకరాల్ని ఉచితంగా కేటాయించింది. ఇందులో శాశ్వత భవన నిర్మాణం పూర్తి చేసే పనుల్ని రెండు దశల్లో చేపట్టారు. మొదటి దశలో రూ.472.61 కోట్లతో పనులు పూర్తయ్యాయి. మొత్తం 62,350 చదరపు మీటర్ల విస్తీర్ణంలో బిల్టప్ ఏరియాని అభివృద్ధి చేశారు. అడుగడుగునా అద్భుతమనేలా హరిత భవనం (గ్రీన్ బిల్డింగ్), స్మార్ట్ భవనంగా దీన్ని తీర్చిదిద్దారు. 1,500 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ఎ÷-లాంటును నిర్మించారు. దీని ద్వారా సంవత్సరానికి 22.59 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయ నమూనాను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు 'యు' ఆకారంలో కూర్చొనేలా తరగతి గదులు నిర్మించారు. ఇటు తెలంగాణలోని ఐఐటీ హైదరాబాద్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం జాతికి అంకితం చేశారు. 2008 ఆగస్టు 18న ఎద్దుమైలారంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఆవరణలో ఐఐటీ హైదరాబాద్ ప్రారంభమైంది. శాశ్వత క్యాంపస్ ఏర్పాటు కోసం కంది గ్రామంలో 576 ఎకరాలు కేటాయించగా, ఫిబ్రవరి 27, 2009లో అప్పటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 20వేల మంది విద్యార్థులతో పాటు 10వేల మంది బోధన, ఇతర సిబ్బంది కోసం క్యాంపస్ నిర్మాణాన్ని 2010లో ప్రారంభించారు. భారత ప్రభుత్వం, జపాన్‌కు చెందిన జైకా సంస్థ కలిసి 2019 వరకు మొదటి దశ నిర్మాణపనులను పూర్తి చేశాయి. జులై 2015లో ఐఐటీ హైదరాబాద్‌ను ఎద్దుమైలారంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ నుంచి కందిలోని శాశ్వత క్యాంపస్‌లోకి మార్చారు. మొదటి దశ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం, జపాన్‌కు చెందిన జైకా కలిసి సుమారు రూ.1700 కోట్లు ఖర్చు చేశాయి.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

బుధవారం । ఫిబ్రవరి । 21 । 2024




## పరిసరాల్లో పెరిగే మొక్క ఇది..

మనకు బాగా తెలిసిన ఎడారి మొక్కలలో నాగజెముడు మొక్క కూడా ఒకటి. ఈ మొక్క ఎడారుల్లోఎక్కువగా పెరుగుతుంది. అలాగే కొందరు దీనిని అలంకరణ కోసం పెరట్లో పెంచుకుంటూ ఉంటారు. ఈ మొక్క పొదవాటి, పదునైన ముళ్లులను కలిగి ఉంటుంది. ఈ మొక్కకు కాయలు కూడా కాస్తాయి. ఈ కాయలను ఇతర దేశాల వారు ఎక్కువగా తింటూ ఉంటారు. ఈ కాయలు రుచిగా ఉండడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉన్నాయి. ఈ కాయలు పచ్చిగా ఉన్నప్పుడు ఆకుపచ్చ రంగులో పండిన తరువాత బ్రౌన్ కలర్ లో ఉంటాయి. ఈ కాయలు కూడా చెట్టు వలె ముళ్లులను కలిగి ఉంటాయి. ఈ కాయలను కట్ చేసేటప్పుడు కూడా జాగ్రత్తగా కట్ చేయాలి. నాగజెముడు పండ్లను ఎలా కట్ చేసుకోవాలి. అలాగే వీటిని తినడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి..అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ముందుగా బాగా పండిన నాగజెముడు కాయలను జాగ్రత్తగా సేకరించాలి. తరువాత వాటిపై ఉండే ముండ్లు పోయేలా గురుకు ప్రదేశంపై రుద్దాలి. తరువాత ఈ కాయలకు లోతుగా ఉండే తొడిమెను తొలగించాలి. దీని లోపల మరో పెద్ద ముళ్లు ఉంటుంది కనుక తొడిమను తొలగించాలి. తరువాత కాయను నిలువుగా కట్ చేసి పై భాగాన్ని తీసేసి లోపల ఉండే గుజ్జును తీసుకోవాలి. దీని లోపల గింజలు ఉంటాయి కనుక గుజ్జును చప్పరించి గింజలను తీసివేయాలి. ఈ పండ్లను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు కూడా లభిస్తాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.ఈ కాయలను తినడం వల్ల వాతావరణ మార్పుల కారణంగా వచ్చే అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటాము. అలాగే నాగజెముడు కాయలను తినడం వల్ల శరీరంలో జీవక్రియల రేటు పెరుగుతుంది. ఎముకలు ధృడంగా తయారవుతాయి. ఎదిగే పిల్లలకు ఈ కాయలను ఇవ్వడం వల్ల వారిలో ఎదుగుదల చక్కగా ఉంటుంది. జ్ఞాపక శక్తి పెరుగుతుంది. దంతాలు ధృడంగా తయారవుతాయి. వయసు పైబడడం వల్ల తలెత్తే ఎముకలకు సంబంధించిన సమస్యలు రాకుండా ఉంటాయి. అలాగే మతిమరుపు సమస్య రాకుండా ఉంటాయి. ఈ కాయలను తినడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది.వృద్ధాప్య ఛాయలు మన దరి చేరకుండా ఉంటాయి. అలాగే ఈ కాయలను తినడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటి సమస్యల బారిన పడకుండా ఉంటాము. అలాగే ఈ పండ్లను తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తపోటు అదుపులో ఉంటుంది.



## ఉదయాన్నే నిద్ర లేస్తే

**అలాంటి సమస్యలు వస్తాయా?**

మామూలుగా కొంతమంది ఉదయాన్నే సూర్యోదయానికి ముందే లేచి పనులన్నీ చేసుకుంటే మరి కొంతమంది రాత్రి సమయంలో ఆలస్యంగా పడుకొని ఉదయాన్నే బారెడు పొద్దెక్కిన కూడా 10 గంటల వరకు అలాగే పడుకుంటూ ఉంటారు. అయితే అలా సూర్యోదయం అయిన తర్వాత కూడా అలాగే నిద్రపోవడం ఆధ్యాత్మికంగానూ అలాగే ఆరోగ్యానికి కూడా అంత మంచిది కాదని చెబుతున్నారు నిపుణులు. అందుకే పెద్దలు కూడా ఉదయాన్నే నిద్ర లేవాలని చెబుతూ ఉంటారు. ఇది ఇలా ఉంటే తాజాగా శాస్త్రవేత్తలు ఈ విషయం గురించి పరిశోధనలు ఒక షాకింగ్ విషయాన్ని వెల్లడించారు.అదేమిటంటే ఉదయాన్నే అర్లిగా లేచిన కూడా అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తాయట. అలాగే చాలామంది చలికాలంలో కూడా పొద్దున్నే నిద్ర లేవడానికి అంతగా ఇష్టపడరు. తెల్లవారుజామునే నిద్రలేచే వారికి అల్జీమర్స్ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనం తేల్చింది. ఉదయం వేళ తొందరగా నిద్రలేచే వారిలో అల్జీమర్స్ రెండు రెట్ల జన్యు ప్రమాదం 11 శాతం ఎక్కువగా ఉందని తెలిపారు. వినడానికి కాస్త షాకింగ్ గా ఉన్న ఇది నిజం. ఇకపోతే ప్రొద్దున్నే నిద్రలేవడం వల్ల కలిగే దుష్ప్రభవాల విషయానికి వస్తే.. పొద్దున్నే నిద్ర లేవడం వల్ల నిద్రలేమికి దారితీయవచ్చు. రాత్రిళ్లు ఆలస్యంగా నిద్ర పోయి తెల్లవారుజామునే లేస్తే నిద్రలేమి బాధపెడుతుంది. దీని వల్ల అలసట, ఏకాగ్రత లోపిస్తుంది. మానసిక స్థితి దెబ్బతింటుంది. తెల్లవారుజామునే నిద్ర లేవాలనుకునే వారు రాత్రి వేళ త్వరగా నిద్ర పోవాలి. కొంతమంది త్వరగా నిద్ర లేస్తే ఒత్తిడి, ఆందోళన ఇతర ఆరోగ్య సమస్యలకు గురవుతూ ఉంటారు. దీని వల్ల సరిగ్గా విశ్రాంతి తీసుకోవడం సాధ్యం కాదు. డి-రెగ్యులేటెడ్ స్లీప్ సైకిల్స్ కు దారి తీస్తుంది. పొద్దున్నే నిద్ర లేవడం వల్ల నిద్ర మత్తుగా అనిపిస్తుంది. పని చేస్తున్నప్పుడు పనిపై శ్రద్ధ పెట్టడం కష్టంగా ఉంటుంది. ఏ పని పైనా దృష్టి పెట్టలేక ఉత్పాదకత తగ్గుతుంది. మనకు మాత్రమే సరిపోయే నిద్ర సైకిల్ ను కనుగొని దానిని ఫాలో కావడం వల్ల అనేక లాభాలు ఉంటాయి. పొద్దున్నే లేవడం వల్ల మనుషులు మూడీ అవుతారు. నిద్ర లేకపోవడం, ఒత్తిడి స్థాయి పెరగడం వల్ల చాలా సమస్యలు వస్తాయి. దీని మూడ్ స్వింగ్స్ కు దారితీస్తుంది. మూడ్ బాలేకపోతే భాగస్వామిలో, కుటుంబసభ్యులతో మనస్ఫూర్తిగా వ్యవహరించలేరు. ఇది మళ్లీ ఒత్తిడికి దారి తీస్తుంది. ఒత్తిడి వల్ల నిద్ర ఉండదు. నిద్ర లేకపోతే ఒత్తిడిగా అనిపిస్తుంది. ఇలా సర్కిల్ లో తిరగాల్సి వస్తుంది.



## పరగడుపునే రెండు వేప పండ్లు..!

వేప చెట్టు.. ఇది తెలియని వారుండరనే చెప్పవచ్చు. వేపచెట్టులో ఎన్నో ఔషధ గుణాలుంటాయన్న సంగతి మనకు తెలిసిందే. ఆయుర్వేదంలో ఈ వేప చెట్టును అనేక రకాల అనారోగ్య సమస్యలను తగ్గించడంలో ఔషధంగా ఉపయోగిస్తారు. దీనిని ఉపయోగించడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. వేప చెట్టులో ప్రతి భాగం కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనందరికి తెలుసు. అయితే చాలా మంది వేప చెట్టు ఆకులను, పూతను, బెరడును, వేర్లను మాత్రమే ఔషధంగా ఉపయోగిస్తారు. వేప పండ్లను మాత్రం ఎవరు ఔషధంగ ఉపయోగించరు. కానీ వేప పండ్లు కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

వీటిలో కూడా ఔషధ గుణాలు, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లను తీసుకోవడం వల్ల మనం అనేక రకాల అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని వారు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభంలో తప్పకుండా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పండ్లను తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి వాతావరణ మార్పుల కారణంగా తలెత్తే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాము. ఈ పండ్లను రోజుకు రెండు చొప్పున ఉదయం పరగడుపున తీసుకోవడం వల్ల ఎటువంటి ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉండవచ్చు. అలాగే ఈ పండ్లను తీసుకోవడం వల్ల శరీరంలోని వ్యర్థాలన్నీ తొలగిపోతాయి. శరీరం శుభ్రం పడుతుంది. అదే విధంగా డయాబెటిస్ తో బాధపడే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. వేప పండ్లను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

అలాగే మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధులతో బాధపడే వారు వేప పండ్లతో చేసిన కషాయాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఒక గ్లాస్ నీటిలో రెండు వేప పండ్లు, మూడు వేపాకులు వేసి మరిగించాలి. తరువాత ఈ నీటిని వడకట్టి తాగాలి. ఇలా తాగడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే చిగుళ్ల వాపు, దంతాల నొప్పులు, దంతక్షయం వంటి సమస్యలతో బాధపడే వారు వేప పండ్లను నోట్లో వేసుకుని బాగా చప్పరించాలి. ఇలా చేయడం వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. దంతాలు మరియు చిగుళ్ల సమస్యలు తగ్గుతాయి. ఈ పండ్లను రోజుకు రెండు చొప్పున తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఫైల్స్ సమస్య క్రమంగా తగ్గుతుంది. అలాగే చుండ్రు, తలలో దురద, జుట్టు రాలడం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా వేప పండ్లు మనకు సహాయపడతాయి. వేప పండ్ల గుజ్జును తల చర్మానికి బాగా పట్టించి మర్దనా చేయాలి. దీనిని అరగంట నుండి గంట పాటు అలాగే ఉంచి ఆ తరువాత హెర్బల్ షాంపుతో లేదా రసాయనాలు తక్కువగా ఉండే షాంపుతో తలస్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల సమస్యలు తగ్గి జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టు రాలడం తగ్గుతుంది. ఈ విధంగా వేప పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



## భోజనం తరువాత వాకింగ్ చేయాలా?

భోజనం చేసిన తరువాత కాసేపు నడవాలని చాలా మంది ఆరోగ్య నిపుణులు సూచిస్తారు. అయితే, ఇలా నడవటం వలన జీర్ణక్రియ మెరుగు పడటంతో పాటు, ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. అందుకే చాలా మంది ప్రజలు భోజనం చేసిన తరువాత కాసేపు నడుస్తుంటారు. అయితే, భోజనం చేసిన తరువాత వెంటనే నడవాలా? లేక కాసేపటి తరువాత నడవాలా? అనేది చాలా మందిలో ఉండే కన్ఫ్యూజన్. అయితే, చాలా మంది భోజనం చేసిన 30 నిమిషాల తరువాత వాకింగ్ చేయాలని సూచిస్తారు. మరికొందరు భోజనం చేసిన వెంటనే నడువొచ్చని చెబుతుంటారు. మరి రాత్రి భోజనం తర్వాత ఎప్పుడు నడవాలి? ఏ సమయంలో నడిస్తే మేలు జరుగుతుంది? కీలక వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..వాస్తవానికి ఈ ప్రశ్నకు సరైన సమాధానం లేదు. భోజనం తర్వాత నడవడానికి సరైన సమయం వ్యక్తి నుండి వ్యక్తికి మారుతుంది. వ్యక్తి ఆరోగ్యం, శరీరం సహా పలు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయితే, ఈ విషయంలో మీకు ఏది ఉత్తమమో.. మీకు ఏది సహాయపడుతుందో కొన్ని మార్గదర్శకాలు ఇక్కడ ఉన్నాయి.. శరీర అవసరం: భోజనం తర్వాత ఎలా అనిపిస్తుందో గ్రహించాలి. అసౌకర్యం, ఉబ్బరం అనిపిస్తే.. భోజనం చేసిన 30 నిమిషాల తరువాత వాకింగ్ చేయడం ఉత్తమం. అలా కాకుండా అంతా బాగున్నట్లు అనిపిస్తే భోజనం చేసిన వెంటనే నడవడం మంచిది. తీవ్రతను పరిగణనలోకి తీసుకోవాలి: బ్రిస్క్ వాక్, మరింత శారీక శ్రమతో కూడిన వ్యాయామాన్ని ఇష్టపడితే, భోజనం తర్వాత 10-15 నిమిషాలు వేచి ఉండటం ఉత్తమం. ఇది అసౌకర్యం కలుగకుండా నివారిస్తుంది. అయితే, సాధారణ వాకింగ్ చేయాలనుకుంటే.. భోజనం చేసిన వెంటనే నడిచినా ఎలాంటి సమస్యా ఉండదు. వ్యక్తిగత ప్రాధాన్యత: రాత్రి భోజనం తర్వాత ఎప్పుడు నడవాలనే నిర్ణయం మీ వ్యక్తిగత ప్రాధాన్యత, మీ శరీరానికి ఏది సౌకర్యవంతంగా ఉంటుందో దానిపై ఆధారపడి ఉండాలి. కొంతమంది భోజనం చేశాక కాసేపు వేచి ఉండి, ఆ తరువాత వాకింగ్ చేస్తే మేలు జరుగుతుంది. మరికొందరు భోజనం చేసిన వెంటనే నడకను మొదలుపెట్టవచ్చు. భోజనం తర్వాత నడవడం వలన శారీరక కదలికలను ఉత్తేజపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఏవైనా నిర్దిష్ట ఆరోగ్య సమస్యలు ఉంటే నేరుగా ఫ్యామిలీ డాక్టర్‌ను సంప్రదించి, వారి సలహా మేరకు నిర్ణయం తీసుకోవాలి.



తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation




# నేడు గోవాలో నటి రకుల్ పెళ్లి

హాజరు కానున్న పలువురు ప్రముఖులు  గత రెండేళ్లలో బాలీవుడ్‌లో ఎన్నో సెలబ్రిటీల పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఆ జాబితాలో చేరనుంది. హీరో, ప్రొడ్యూసర్ అయిన జాకీ భగ్నానీని రకుల్ ప్రేమించి పెళ్లి చేసుకోనుంది. ఫిబ్రవరి 21న గోవాలో రకుల్, జాకీ డెస్టినేషన్ వెడ్డింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక దానికోసం రెండు రోజుల ముందే అక్కడికి చేరుకున్నారు. రకుల్, జాకీ.. ఇద్దరికీ బాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. అందుకే హిందీ సినీ పరిశ్రమలో వీరిద్దరికీ క్లోజ్ అయిన నటీనటులు ఈ వివాహానికి హాజరు కానున్నారు. అంతే కాకుండా ఒక సీనియర్ నటి ఈ పెళ్లిలో డ్యాన్స్ చేయడంతో పాటు తనకు కాబోయే భార్య రకుల్‌కు ఒక స్పెషల్ సర్‌ప్రైజ్‌ను కూడా ప్లాన్ చేశాడట జాకీ. రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ మూడేళ్ల క్రితం తమ ప్రేమ గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. అప్పటినుండి వీరి పెళ్లి ఎప్పుడా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. చివరగా గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుంది అని రూమర్ మొదలయ్యింది. అది రూమర్ కాదు.. నిజమే అని కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ పెళ్లిలో తనకు కాబోయే భార్య రకుల్‌కు స్పెషల్ సర్‌ప్రైజ్‌ను ప్లాన్ చేశాడట జాకీ భగ్నానీ. అక్కడ తన కోసం పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నాడని సమాచారం. వారి లవ్ స్టోరీపై ఒక ప్రత్యేకంగా పాటను రాయించాడట జాకీ. మయూర్ పూరీ అనే రైటర్‌తో రకుల్, తన ప్రేమకథను 'బిన్ తేరే' అనే పాటను తయారు చేయించాడట. ఈ పాటపై పెళ్లిలో జాకీ స్పెషల్ పెర్ఫార్మెన్స్ ఉంటుందని సమాచారం. బిన్ తేరే' పాటకు తనిష్క్ బాగ్చీ సంగీతాన్ని అందించగా.. జాహ్రహ్ ఎస్ ఖాన్, రోమీలతో పాటు జాకీ స్వయంగా దీనిని పాడాడు. 'రకుల్ కోసం రాయించిన ఈ పాట కోసం జాకీ తన ప్రాణం పెట్టాడు. ఇది పెళ్లిలో ముఖ్యమైన ఘట్టం కానుంది. తనకు గుర్తుండిపోయే గిఫ్ట్ ఇవ్వాలనే ఆలోచనతో ఈ ఐడియాతో ముందుకొచ్చాడు. ఈ పాట వారి ప్రేమకథను సెలబ్రేట్ చేసే విధంగా ఉంటుంది' అని జాకీ సన్నిహితులు రివీల్ చేశారు. దీంతో పాటు పెళ్లికి వచ్చిన గెస్టులకు కూడా స్పెషల్ పర్ఫార్మెన్స్‌లు ఉండనున్నాయి. సీనియర్ నటి శిల్పా శెట్టి.. తన భర్త రాజ్ కుంద్రాతో కలిసి రకుల్, జాకీల పెళ్లిలో పెర్ఫార్మ్ చేయనున్నట్టు సమాచారం. లక్ష్మి మంచు, ప్రగ్యా జైస్వాల్, అజయ్ దేవగన్.. ఇలా ఎందరో సెలబ్రిటీలు రకుల్, జాకీల పెళ్లిలో సందడి చేయనున్నారు. పెళ్లి పనుల కోసం గోవాకు బయల్దేరే ముందు ముంబాయ్‌లోని సిద్ధి వినాయకుడి ఆలయాన్ని సందర్శించుకుంది ఈ జంట. దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి కూడా. 2021లో ముందుగా వీరి ప్రేమ గురించి బయటపెట్టారు రకుల్, జాకీ. అప్పటినుండి ఇప్పటివరకు వీరు పెద్దగా బయట కలిసి కనిపించకపోయినా.. సందర్భం వచ్చినప్పుడల్లా సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరికి ఉన్న ప్రేమను బయటపెడుతూనే ఉన్నారు. గోవాలో జరగనున్న డెస్టినేషన్ వెడ్డింగ్‌లో కొందరు సినీ సెలబ్రిటీలతో పాటు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొనున్నారు.

## పాత జ్ఞాపకాలు అమోఘం

బికినీ ఫోటోలను విడుదల చేసిన ఇలియానా



గోవా బ్యూటీ ఇలియానాకు బీచ్ అన్నా, బాత్ టబ్ అన్నా ప్రాణం. కుదిరితే బీచ్ దగ్గర విహరిస్తుంటుంది. లేదా ఇంట్లో ఉన్న బాత్ టబ్‌నే బీచ్ గా భావిస్తూ నీటితో ఆడుతుంటుంది. కెరీర్ బిగినింగ్ నుంచి జీరో సైజ్ బాడీని మెయినటెన్ చేస్తున్న కథానాయిక ఈమె. గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీని ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం అమ్మతనాన్ని ఆస్వాదిస్తోంది. తాజాగా ఇలియానా పోస్ట్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె గర్భవతిగా ఉన్న సమయంలో బికినీ ధరించి బాత్రూమ్‌లో దిగిన ఫొటో ఒకటి ఇన్స్టాలో షేర్ చేసింది. ఈ మిర్రర్ సెల్ఫీ బ్లాక్ అండ్ వైట్‌లో ఉండటం విశేషం. బ్లాక్ బికినీలో ఓ చేత్తో తన బేబీ బంప్‌ను చూపిస్తూ సెల్ఫీ దిగింది. 'ఏడాది కిందట. నాలుగు నెలల ప్రెగ్నెంట్‌గా ఉన్న సమయంలో ఇలా' అనే క్యాప్షన్‌తో ఇలియానా ఈ ఫొటో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం తన పార్టనర్‌తో అమెరికాలో ఉన్న ఆమె గర్భవతిగా ఉన్నప్పటి ఫొటోలు చూసుకుంటూ ఆ జ్ఞాపకాలను నెమరువేసుకుంటోంది. ఆమె ఈ మధ్య తన పార్ట్‌నర్ మైఖేల్ డోలాన్‌తో కలిసి వాలెంటైన్స్ డే సెలబ్రేట్ చేసుకుంది. ప్రస్తుతం ఇలియానా హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.

## కొత్త పూజాను చూస్తారంటున్న హెగ్డే



గత ఏడాది ఏప్రిల్‌లో విడుదలైన సల్మాన్ 'కిసీ కా భాయ్ కిసీకి జాన్' తర్వాత పూజా హెగ్డే సినిమా ఒక్కటి కూడా విడుదల కాలేదు. దాదాపు ఏడాది నుంచి తమ అభిమాన తార వెండితెరపై కనిపించకపోవడం పూజా అభిమానులను ఆవేదనకు గురి చేస్తున్న అంశం. అయితే.. ఈ బాధ ఈ ఏడాది అక్టోబర్ 11 వరకేనని, ఆరోజు షాహిద్‌కపూర్‌తో తాను నటిస్తున్న 'దేవ' విడుదల కానున్నదని, అందులో కొత్త పూజాని చూస్తారని మంగళూరు భామ పూజా హెగ్డే అంటున్నారు. తన కెరీర్‌లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను 'దేవ'లో చేస్తున్నట్టు పూజ చెప్పారు. ఓ హై ప్రొ÷ల్ కేస్ ఇన్విస్టిగేషన్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తుందని, కథనం షాక్‌కు గురిచేస్తుందని, తన పాత్ర తీరుతెన్నులు ఆడియన్స్‌ని షాక్‌కి లోనుచేస్తాయని పూజా తెలిపారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com